RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 114  ఆదివారం, ఆగష్టు 17, 2025 ,  పేజీలు - 8  వెల : 3/-




## రూ.11,000 కోట్లతో హైవే ప్రాజెక్టులను

# ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో రెండు కీలకమైన నేషనల్ హైవే ప్రాజెక్టు లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారంనాడు ప్రారంభించనున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో మెరుగైన కనెక్టివిటీ, రోడ్లపై రద్దీని తగ్గించేందుకు ఈ కీలక ప్రాజెక్టులను ఉద్దేశించారు. సుమారు రూ.11,000 కోట్ల విలువైన ఈ రెండు ప్రాజెక్టులను రోహిణిలో సుమారు 12.30 గంటలకు ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి వేదక నుంచి ప్రద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-ప్రాజెక్టులు ప్రభుత్వ సమగ్ర ప్లాన్‌లో భాగంగా ప్రారంభమవుతున్నాయి. దేశరాజధానిలో మెరుగైన అనుసంధానం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశం. 10.1 కిలోమీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్ రూ.5,360 కోట్లతో డవలప్ చేయనున్నారు. ఈ సెక్షన్‌తో యశోభూమి, బ్లూ లైన్, ఆరెంజ్ లైన్, బిజ్వాసన్ రైల్వే స్టేషన్, ద్వారక క్లస్టర్ బస్ డిపోలకు కనెక్టివిటీ ఉంటుంది.కాగా, 10 కిలోమీటర్ల స్ట్రెచ్‌లో 5.9 కిలోమీటర్లు శివ మూర్తి ఇంటర్‌సెక్షన్ నుంచి ద్వారకా సెక్టార్-21కు అనుసంధానమవుతుంది. 4.2 కిలోమీటర్ల స్ట్రెచ్ ద్వారకా సెక్టార్-21 నుంచి ఢిల్లీ-హర్యానా బోర్డర్ వరకూ అనుసంధానమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 19 కిలోమీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే హర్యానా సెక్షన్‌ను 2024 మార్చిలో ప్రారంభించారు.

# రోడ్ల డ్యామేజీపై

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్:** భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు.భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతేతప్పరావొద్దనిమంత్రి సూచించారు.

## బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించే అధికారం

# కోర్టుకు ఉండదన్న కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :** బిల్లుల ఆమోదం విషయ ంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువు విధించటం అనే అంశంపై కేంద్రం స్పందించింది. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించేలా కోర్టులు వారిని నిర్దేశించవచ్చా? అన్నదానిపై సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్రం బదులిచ్చింది.బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్రం.. సుప్రీంకోర్టుకు విన్నవించింది.బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్రం సుప్రీంకోర్టుకు విన్నవించింది. కొన్ని అంశాల్లో కోర్టులు జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. కొన్ని అంశాల్లో కోర్టులు జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది.బిల్లుల అంగీకారం అంశ ంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంది. బిల్లులపై గడువు విధింపుతో రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని తగ్గించినట్లు అవుతుందని కూడా కేంద్రం అభిప్రాయపడింది.ఆ రెండు స్థానాలు ప్రజాస్వామ్య పాలనకు ఉన్నత ఆదర్శాలు అని చెప్పిన కేంద్రం.. వారి విధుల్లో ఏవైనా లోపాలు ఉంటే న్యాయ జోక్యాల కంటే.. రాజ్యాంగపరమైన యంత్రాంగం ద్వారా సరిదిద్దాలని సుప్రీంకు కేంద్రం తెలిపింది.

## కోర్టు హాల్‌లో బియ్యం విసిరిన వ్యక్తి



**న్యూఢిల్లీ:** ఒక వ్యక్తి కోర్టు హాలులోని నేలపై బియ్యం విసిరాడు. దీంతో చేతబడిగా న్యాయవాదులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేసుల విచారణను కొంతసేపు జడ్జి నిలిపివేశారు. కోర్టు హాలును శుభ్రం చేయించారు. ఆ వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా విధించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 11న అదనపు సెషన్స్ జడ్జి షెఫాలి బర్నాలా టాండ కోర్టులో కేసుల విచారణ జరుపుతున్నారు. ఆ కోర్టు హాలు న్యాయవాదులతో నిండి ఉన్నది. ఇంతలో ఒక వ్యక్తి కోర్టు ని నేలపై బియ్యం విసిరాడు.

## పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా

# ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా : కేటీఆర్



**హైదరాబాద్ :** జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు "పోలవరంను.. కూలవరం" అనే దమ్ము ధైర్యం ఉందా.. అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను దించి బీఆర్ఎస్‌పై బురదజల్లిన బీజేపీ నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేక పోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూరత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# ఓట్ చోరీ ప్రచారం



**న్యూఢిల్లీ:** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరో సారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు.'రహస్యంగా, దొంగతనంగా ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారు' అని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్దిసేపు ఆగి... 'నా ఓటు'.. అని చెబుతాడు. ఆశ్చర్యపోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. 'ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమవుతుంది?' అని ఆయన అడుగుతాడు. 'నకిలీ ఓట్ల ద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయి' అని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. 'ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే' అనే సందేశంతో వీడియో ముగుస్తుంది ప్రూఫ్ ఇవ్వండి.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న విస్తృత ప్రచారాన్ని ఈసీ ఇటీవల ప్రశ్నించింది. 'ఓట్ చోరీ' అంటూ అభ్యంతరకర పదబంధాలను ఉపయోగించడానికి బదులు ఆధారాలు ఉంటే చూపెట్టాలని సూచించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లంతా దొంగలేనన్నట్టుగా మాట్లాడటం సరికాదని, ఏ ఎన్నికల్లో అయినా ఒక వ్యక్తి రెండుసార్లు ఓటు వేసినట్టు ఆధారం ఉంటే లిఖితపూర్వత అఫిడవిట్‌తో ఈసీఐ దృష్టికి తీసుకురావాలని కోరింది.ఓటర్ అధికార్ యాత్రకాగా, బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌కు వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ గాంధీ ప్రకటించారు. ఈ ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఆయన కోరారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా బీహార్ గడ్డపై నుంచే ఆగస్టు 17 నుంచి 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ తెలిపారు. ఇది కేవలం ఎన్నికల అంశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే సిద్ధాంతాన్ని పరిరక్షించేందుకు చేస్తున్న నిర్ణయాత్మకమైన యుద్ధమని అన్నారు. రైతులు, కార్మికులు, ప్రతి పౌరుడు ఈ అంశంపై గళం ఎత్తి ఈ ప్రజాఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈసారి ఓటు దొంగల ఓటమి, ప్రజా విజయం, రాజ్యాంగ విజయం తథ్యమని అన్నారు.

# రైతులకు అలర్ట్

## అమల్లోకి 2025-26 రైతు బీమా పథకం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక రైతు బీమా పథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమల్లోకి వచ్చింది. ఈ ఏడాది అత్యధిక సంఖ్య లో రైతులు ఈ పథకంలో చేరడం విశేషం. మొత్తం 42,16,848 మంది రైతులకు ప్రభు త్వం బీమా కవరేజీని కల్పించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి అదనంగా 1,181 మందిని చేర్చారు. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల రైతులు ఈ పథకానికి అర్హులని అధికారులు తెలిపారు.కొత్తగా చేరిన రైతులు, ప్రీమియం తగ్గింపు.రైతు బీమా కొత్త సీజన్ ఆగస్టు 14 నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 13 వరకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు 1,96,890 మంది కొత్త రైతులకు బీమా సౌకర్యం కల్పించారు. గతంలో బీమా ఉన్న 40,19,958 మంది రైతుల బీమాను రెన్యువల్ చేశారు. దీంతో మొత్తం 42.16 లక్షల మంది రైతులకు 2026 ఆగస్టు 14 వరకు బీమా రక్షణ కొనసాగుతుంది. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారుల కృషి వల్ల ఈ ఏడాది బీమా ప్రీమియం గతంలో కంటే తగ్గింది. గతంలో రూ.3,400 ఉన్న ప్రీమియం ఇప్పుడు రూ.3,225కి తగ్గించబడింది. 2024-25 బీమా సంవత్సరంలో 25 వేలకు పైగా క్లెయిమ్‌లు నమోదయ్యాయి. దీని ద్వారా ఒక్కో క్లెయిమ్‌కు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.1,300 కోట్లకు పైగా పరిహారం రైతు కుటుంబాలకు అందింది.జిల్లాల వారీగా లబ్ధిదారులు.రైతు బీమా లబ్ధిదారుల సంఖ్యలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ జిల్లాలో అత్యధికంగా 2,98,037 మంది రైతులకు బీమా సౌకర్యం కల్పించారు. కొత్తగా 12,212 మంది రైతులు చేరగా, 2,85,825 మందికి రెన్యువల్ చేశారు. తరువాత సంగారెడ్డి జిల్లాలో 2,12,335 మందికి, ఖమ్మం జిల్లాలో 2,04,951 మందికి బీమా అవకాశం దక్కడంతో అవి రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

## ప్రధాని మోదీ అబద్ధాల కోరు

# జైరామ్ రమేశ్ ఫైర్




**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సమాచార విభా గం అధినేత జైరామ్ రమేశ్ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇచ్చిన ప్రసంగంలో.. ఇండియా సెమీ కండక్టర్ చరిత్ర గురించి తప్పుడు ఆరోపణలు చేశారంటూ మండిపడ్డా రు. ప్రధాని మోదీ అబద్ధాల కోరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జైరామ్ రమేశ్ తన ఎక్స్ ఖాతాలో 'ప్రధాని మోదీ అబద్ధాల కోరు అని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. సెమీ కండక్టర్ కాంప్లెక్స్ లిమిటెడ్ చండీగఢ్‌లో ఏర్పాటైంది. 1983లో ఆపరేషన్స్ మొదల య్యాయి' అని అన్నారు. ఆ పోస్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగానికి సంబంధించిన వీడియోను కూడా జోడించారు. ఆ వీడియోలో నరేంద్ర మోదీ సెమీ కండక్టర్ల గురించి మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. 'నేను టెక్నాలజీకి సంబంధించిన పలు విషయాల గురించి మాట్లాడినపుడు.. సెమీ కండక్టర్ల గురించిన ఉదాహరణను మీ దృష్టికి తీసుకు వస్తాను.నేను ఎర్ర కోట దగ్గర ఏ ప్రభుత్వాన్ని విమర్శించడానికి లేను. విమర్శించాలని అనుకోవటం కూడా లేదు. కానీ, దేశంలోని యువత దీని గురించి తప్పకుండా తెలుసుకోవాలి. 50 నుంచి 60 ఏళ్ల క్రితం సెమీ కండక్టర్లకు సంబంధించిన ఫైల్ వర్క్ మొదలైంది. సెమీ కండక్టర్ ఫ్యాక్టరీ ఆలోచన 60 ఏళ్ల క్రితం తెరపైకి వచ్చింది. ఆశ్చర్య కరమైన విషయం ఏంటంటే.. సెమీ కండక్టర్ల ఆలోచన అప్పుడే చచ్చిపోయింది. 50-60 మనం నష్టపోయాము' అని అన్నారు.

# వర్షాలపై కీలక ఆదేశాలు



**హైదరాబాద్ :** తెలంగాణ లో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని సీఎం రేవంత్ రెడ్డితెలిపారు. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయని ఆయన చెప్పారు.ప్రత్యేకంగా నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో శనివారం ఉదయం సీఎం ఉన్నతాధికారుల తో సమీక్ష నిర్వహించారు.వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలుచేపడతారని సీఎం వెల్లడించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే పరిస్థితుల్లో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను ముందుగానే రక్షణ శిబిరాలకు తరలించాలని ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు , క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు.




**ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటి ఎండీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి గారికి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు**

ఆయన నిజాయితీతో వ్యాపారం చేసే గొప్ప రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త. కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకున్న విశ్వసనీయ వ్యక్తి. పెట్టుబడిదారులకు మంచి లాభాలు వచ్చేలా చూసే తెలివైన వ్యాపారవేత్త.సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటారు. తన కృషి, క్రమశిక్షణ వల్ల వ్యాపారంలో గొప్ప విజయాలు సాధించారు. భవిష్యత్తు తరాలకు ప్రేరణ కలిగించే ఆదర్శ వ్యక్తి.నిజమైన విజనరీగా రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త దారులు చూపించారు.నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాల తో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కోరుకుంటన్నవారు:
మీ బంధుమిత్రు లు, శ్రేయోభిలాషులు, నాయకులు ప్రజాప్రతినిధులు,

# భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల





**శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** ఈరోజు భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ని నియమించడం జరిగింది. అశోక్ సాదుల కి నియామక పత్రం అందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ సాదుల గతంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేశారని, ఇప్పుడు పార్టీ వారిని గుర్తించి పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో సమస్యలపై తనదైన శైలిలో అధికార పార్టీతో పోరాడి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని అశోక్ సాదుల అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్, చిన్న రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి, బుచ్చేష్ యాదవ్, కాజీపేట రాజేందర్, సత్యనారాయణ, నాగరాజు, నారాయణ రెడ్డి, బాల్ రాజ్, అరవింద్, రాములు నాయక్, మహేందర్ గౌడ్, అనిల్, మల్లిక, నర్సారెడ్డి, విట్టల్ నాయక్, బాల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, దాసు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గోపిక వేషధారణలో మురిసిన చిన్నారి శ్రీయాన్సీ.





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి, తూప్రాన్ పట్టణంలోని 5 వ వార్డు విద్యానగర్ కాలనీ లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కాలనీలో దంతెపల్లి నిశ్చయ్, దంతేపల్లి విహన్స్, దంతెపల్లి రుద్రాన్స్, చిన్నారులకు శ్రీకృష్ణుని యొక్క వేషధారణ, దంతీపల్లి శ్రీయాన్సీ కి గోపిక వేషాదరణ వేయించి పిల్లల తల్లిదండ్రులు పిల్లలు చేసే అల్లరిని చూసి ఇంతగానో మురిసిపోయారు, పిల్లలు కృష్ణుని వేషాధారణ వేసుకున్నందుగాను మాకు ఎంతగానో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు, శ్రీకృష్ణ జన్మాష్టమి, కృష్ణాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి, శ్రీకృష్ణ జయంతి అని కూడా పిలుస్తుంటారు, ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షంలోని అష్టమి తిది, రోహిణి నక్షత్రంలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటామని విష్ణుమూర్తి 10 అవతారాలలో ఎనిమిదవ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి అన్నారు.

# మల్లన్న కుంట పూడ్చివేత రైతులతో అధికారులు చర్చ





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామంలో శనివారం తహసిల్దార్, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి మల్లన్న కుంట, డబ్బా కుంట, ఎర్ర చెరువు, నల్ల చెరువు, పత్తి కుంట చెరువులను పరిశీలించారు. మల్లన్న కుంట గండి పూడ్చే చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులతో అధికారులు చర్చించారు. డబ్బా కుంట కట్టపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తక్షణమే తరలించాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

**-భారీ వర్షాలు అక్కమ్మ చెరువు నిండుగా, రైతుల ఆనందం**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీలోని అక్కమ్మ చెరువు నిండుకుండలా మారింది. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని చేరుకుని మత్తడి దూకేందుకు సిద్ధంగా ఉంది. చెరువు నిండడంతో ఈ ఏడాది పంటలు బాగా పండుతాయని స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తూప్రాన్ విద్యానగర్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తూప్రాన్ వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని 5వ వార్డు ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యానగర్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా కాలనీలోని చిన్నారులు రాధాకృష్ణుని వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు , కృష్ణుడు రాధా వేషధారణలు నృత్యాలు అందరినీ ఆకర్షించాయి అనంతరం చిన్నారులచే కొట్టె కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ కాలనీలోని పలువురు చిన్నారులు దంతీపల్లి నిశ్చయ్, దంతెపల్లి విహాన్ష్, దంతేపల్లి రుద్రాన్స్, దంతేపల్లి శ్రియన్సీ, వారి తల్లిదండ్రులు నానమ్మ లక్ష్మి, తాతయ్య నారాయణ పాల్గొన్నారు

# జాతీయ పతాకం ఆవిష్కరించిన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఉదయం ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన సీఐ మల్లేష్ మాట్లాడుతూ ు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని అన్నారు. దేశ అభివృద్ధి, పెట్టుబడుల రాక, ప్రజల సుఖసంతోష జీవనం ు ఇవన్నీ శాంతి భద్రతలపై ఆధారపడి ఉంటాయన్నారు. వాటి పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు అని స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ , సైబరాబాద్ పోలీస్, జీడిమెట్ల




పోలీస్‌లు, "ఆలోచన ఆచరణ" అనే నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నారన్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సుఖసంతోషాల్లో భాగస్వామ్యం అవ్వడం మా గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ సీఐ కనకయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోపిక,కృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి, తూప్రాన్ పట్టణంలోని 5 వ వార్డు విద్యానగర్ కాలనీ లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కాలనీలో దంతెపల్లి నిశ్చయ్, దంతేపల్లి విహన్స్, దంతెపల్లి రుద్రాన్స్, చిన్నారులకు శ్రీకృష్ణుని యొక్క వేషధారణ, దంతీపల్లి శ్రీయాన్సీ కి గోపిక వేషాదరణ వేయించి పిల్లల తల్లిదండ్రులు పిల్లలు చేసే అల్లరిని చూసి ఇంతగానో మురిసిపోయారు, పిల్లలు కృష్ణుని వేషాధారణ వేసుకున్నందుగాను మాకు ఎంతగానో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు, శ్రీకృష్ణ జన్మాష్టమి, కృష్ణాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి, శ్రీకృష్ణ జయంతి అని కూడా పిలుస్తుంటారు, ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షంలోని అష్టమి తిది, రోహిణి నక్షత్రంలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటామని విష్ణుమూర్తి 10 అవతారాలలో ఎనిమిదవ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి అన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు.**

కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పాపయ్య యాదవ్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో శనివారం నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ హాజరయ్యారు.పాపయ్య యాదవ్ నగర్ లో గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో, చెరుకుపల్లి కాలనీలో వంశీ కృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని ఆశీస్సులు అందరికీ లభించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న పిల్లలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కౌశిక్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 16** జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా బొంతపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉప్పనూతుల కౌశిక్ గౌడ్ ను జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియమాక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను బీసీ వెల్ఫేర్ జాతీయ జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ వర్గాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. 16 జిఎండి 05 ఏ: జాతీయ బీసీ వెల్ఫేర్ జాయింట్ సెక్రెటరీగా ఉప్ప నూతుల కౌశిక్ గౌడ్ అధ్యక్షుడు కృష్ణయ్య చేతులమీదుగానియమాక పత్రం అందుకుంటున్న దృశ్యం

# అటల్ బిహారీ వాజపేయి సేవలు మరువలేనివి

**- మండల బిజెపి పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్.**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** భారతరత్న, పద్మ విభూషణ్, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లీలావతి భయానంద్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు అటల్ బిహారీ వాజపేయి పేరు నిలిచే ఉంటుంది. పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ళ రాములు గౌడ్ మాట్లాడుతూ వాజపేయి నిజమైన దేశభక్తుడు. ఆయన మనసులో ఎల్లప్పుడూ పేదల పట్ల ప్రేమ, సేవ ఉండేది. మంచితనమే ఆయన శక్తి. కష్టమైన సమస్యలు వచ్చినా శాంతంగా, సహనంతో పరిష్కరించేవారు. మంచి పాలన ఎలా ఉండాలో చూపించిన నాయకుడు ఆయన. అందుకే అందరూ ఆయనను ఇష్టపడ్డారు, గౌరవించారు" అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సి పల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సిఐ వినాయక రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, తదితరులు.

# శంకర్ పల్లి లో ఘనంగా దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి.



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

భారతరత్న, పద్మ విభూషణ్ భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి పుణ్య తితిని పురస్కరించుకొని శంకర్ పల్లి ప్రధాన కూడలిలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా మండల బిజెపి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యముతో, విప్లమాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన మహా నాయకుడు అని కొనియాడారు. జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మాట్లాడుతూ అణువు అణువు దేశభక్తి, తనువంత పేద ప్రజాను రక్తి, మంచితనమే తన శక్తి, జటిల సమస్యలు సైతం ఓర్పుగా పరిష్కరించే యుక్తి, సుపరి పరిపాలన దురంధరుడు, అందరూ అభిమానించే నిత్య చైతన్య తేజో భాస్కరుడు అటల్ బిహారీ వాజ్పేయి అని అన్నారు. మాజీ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు బీర్ల సురేష్ మాట్లాడుతూ వాజ్పేయి మృదుసభావి, ఐదు దశాబ్దాలు పార్లమెంటేరియన్ గా, జనసంఘ వ్యవస్థాపకులుగా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రధాన అనుచరుడిగా, అజాతశత్రువు, సహజకవి మహా వక్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి కార్యదర్శి పండిత్ రావు, మండల మాజీ అధ్యక్షులు ఏనుగు నరసింహారెడ్డి, నాయకులు మాచెట్టి పాండురంగం, జయరాం రెడ్డి, భవాని నందు, శంకర్ గౌడ్, అనిశెట్టి సురేష్, విఠోబా, గుంతల శ్రీనివాస్ రెడ్డి, నారే గూడెం నరసింహారెడ్డి, గోపిశెట్టి వినోద్, కుమ్మరి మాణిక్యం, మాజీ వైస్ ఎంపీపీ చేకూర్తా కృష్ణారెడ్డి, ఎన్నో ప్రభాకర్ రెడ్డి, ఎర్రోళ్ల రాజ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మధుమోహన్ రెడ్డి గుండ్ర, నాయకులు పాల్గొన్నారు.

# రియల్ లైఫ్‌కి రా నాయనా సిద్ధార్థ్ రెడ్డికి అఖిల ప్రియ కౌంటర్.

**కర్నూలు, ఆగస్టు 16:** వైఎస్ జగన్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఓటమితో జగన్ మైండ్ బ్లాంక్ అయినట్లుందని సెటైర్లు వేశారు. శనివారం నాడు కర్నూలులోని మహిళా జైలును సందర్శించారు భూమా అఖిల ప్రియ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. జగన్‌పై విరుచుకుపడ్డారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని చాలా మంది అనుకుంటున్నారని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలతో అక్కడి ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఇవే చివరి ఎన్నికలు అని జగన్ భయపడుతున్నారేమో అంటూ సెటైర్లు వేశారు. చంద్రబాబు పాలనను ఎవరు అడ్డుకోలేరన్నారు. వందేళ్ల వరకు ప్రజలు బాగా ఉండాలని చంద్రబాబు నిత్యం కష్టపడుతున్నారని అఖిల ప్రియ చెప్పుకొచ్చారు. చంద్రబాబును విమర్శించే ముందు వైసీపీలో నాయకులు ఉంటారో లేదో జగన్ తెలుసుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పక్కా




ఆధారాలతోనే లిక్కర్ స్కామ్‌లో అరెస్టులు జరుగుతున్నాయని చెప్పారు. అర్ధరాత్రి గోడలు దూకి ఎవరిని అరెస్టు చేయడం లేదన్నారు.సిద్ధార్థ్ రెడ్డిపై సెటైర్లు..ఇదే సమయంలో వైసీపీ యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై అఖిల ప్రియ సెటైర్లు వేశారు. ఆయన చేసిన కామెంట్స్‌కి కౌంటర్ ఇచ్చారు. 'బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మాటకారి. నా యాసతో యూత్ అట్రాక్ట్ అవుతారు. ఫాలోవర్స్, లైకులు, షేర్స్ ఉంటే చాలు అనుకుంటున్నాడు. రీల్ లైఫ్ నుంచి రియల్ లైఫ్ లోకి వచ్చి రాజకీయాలు తెలుసుకోవాలి. రీల్ లైఫ్ రాజకీయాలు వేరు. ఫీల్డ్ లో ఉండి చేసే రాజకీయాలు వేరు.' అంటూ సెటైర్లు వేశారు. బైరెడ్డి సిద్ధా( రెడ్డికి రాజకీయాలు తెలియవని.. తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అఖిల ప్రియ హితవు చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాని విషయాన్ని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి తెలుసుకోవాలంటూ చురకలంటించారు.

# వరద పోటుకు దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్

**పోలవరం, ఆగస్టు 16 :** గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర



దెబ్బతింది.దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలుస్తోంది.

# వైఎస్ భారతి కూడా ఫ్రీ బస్సులో ప్రయాణించవచ్చు మాజీమంత్రి కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ చైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం



బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు.వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.

# ఉచిత ప్రయాణం అని చెప్పి మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారు వైసీపీ మహిళా నేత ఫైర్

**అమరావతి:** ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా వైఎస్ జగన్‌పై మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి నిప్పులు చెరిగారు. చెల్లితో రాఖీ కట్టించుకోలేని వాడు ఇప్పుడు మహిళల గురించి నీతులు చెబుతున్నాడని లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. మీ



మేనత్తలు ఏనాడైనా మీ నాన్న (చంద్రబాబు)కు రాఖీ కట్టారా అని నిలదీశారు. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్న ఎప్పుడైనా పిలిచారా అని ప్రశ్నించారు. హెరిటేజ్‌లో మీ నాన్న మీ మేనత్తలకు ఎంత వాటా ఇచ్చారని నిలదీశారు. అసలు మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత నారా లోకేశ్‌కు ఉందా అని నిప్పులు నెరిగారు. పవన్ కల్యాణ్ తల్లిని పది కోట్లు ఖర్చు చేసి మరీ లోకేశ్ తిట్టించలేదా అని ప్రశ్నించారు.స్త్రీ శక్తి పథకం ప్రారంభించలేమని.. ఇదో ఉత్తుత్రి డ్రామా అని వైసీపీ నేతలు అనేవాళ్లని.. ఇప్పుడు వాళ్లు తమ తలలు ఎక్కడ పెట్టుకుంటారని లోకేశ్ చేసిన విమర్శలపైనా వరుదు కల్యాణి తీవ్రంగా మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలను మోసం చేశారని విమర్శించారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకశ్ కలిసి మహిళలను మోసం చేశారని.. ఉచిత బస్సు పేరుతో మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారని ఆరోపించారు. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో, అది కూడా కొన్ని ప్రాంతాల్లోనే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని హామీ ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారని మండిపడ్డారు. సీఎం అంటే చీటింగ్ మాస్టర్‌గా మార్చేశారని చంద్రబాబును వరదు కల్యాణి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 16 రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం కింద పది, 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదని తెలిపారు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా అని ప్రశ్నించారు. తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం, విజయవాడకు ఉచిత బస్సు ప్రయాణం లేదని పేర్కొన్నారు. అంటే రెండున్నర కోట్ల మంది మహిళలను మోసం చేసినట్లే కదా అని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ప్రత్యేక విమానాల ఖర్చులను తగ్గించుకుంటే మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించవచ్చని స్పష్టం చేశారు

# ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు నారా లోకేష్

**అమరావతి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళల కోసం కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని కానుకగా ప్రకటించింది. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఎక్స్ లో చేసిన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక. ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం. స్త్రీ శక్తి ద్వారా ఏపీ ప్రభుత్వం మహిళల సాధికారితకు పట్టంకట్టింది. సోదరసోదరీమణులారా. ..ఈ ప్రయాణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. మీ ఫ్రీ బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి ఈ ప్రపంచానికి సాధికారిత అంటే ఎలా ఉంటుందో చూపించండి అంటూ ట్వీట్ చేశారు.రాష్ట్రంలో



సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.162 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.1,942 కోట్లు ఖర్చు చేస్తోంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని బస్సుల్లో మహిళలు ఎక్కడికైనా, ఎంతదూరమైనా రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించవచ్చు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ 11,449 బస్సులను నడుపుతుండగా, వాటిలో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అంటే సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది.

# తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామికి టీటీడీ తరఫున శ్రీవారి సారె సమర్పణ

**తిరుమల :** ఆడికృతిక పర్వదినం సందర్భంగా తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ( టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం శ్రీవారి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో తిరుత్తణి ఆలయ చైర్మన్ శ్రీధర్, తమిళనాడు దేవాదయశాఖ జాయింట్ కమిషనర్ రమణి టీటీడీ చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ చైర్మన్ బీ.ఆర్. నాయుడు టీటీడీ



తరఫున పట్టు వస్త్రాలను తిరుత్తణి దివ్య క్షేత్రంలో సుబ్రహ్మణ్యస్వామికి సమర్పించారు. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు చైర్మన్ ఆశీర్వచనం అందించి, పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# 30 ఏళ్లుగా ఏపీలో ఉగ్రవాదులు. అరెస్ట్ చేసిన ఐబీ అధికారులు

**సత్యసాయి:** జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు.ఇంకా ఉగ్రవాదులు ఉన్నారు..ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్లు వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సిమీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.ఏసీ మెకానిక్‌లుగా ఉగ్రవాదులు..ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సిమీకి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి




తీసుకున్నట్లు గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు చెప్పుకొచ్చారు.తెరవెనక కుట్రలు..రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు ఐబీ అధికారులు వెల్లడించారు. 2011లో బీజేపీ అగ్రనేత ఎల్కే ఆడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర చేశారని పేర్కొన్నారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూ మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ.. 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులను తెలిపారు నిఘా పెంచిన ఏపీ పోలీసులుమే 18న విజయనగరంలో ఉగ్ర కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న సిరాజ్, సమీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఉగ్ర కార్యకలాపాలపై ఏపీ పోలీసులు , సంయుక్తంగా విచారణ చేపట్టింది. విజయనగరం, హైదరాబాద్, బెంగుళూరు, తమిళనాడులో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు చెప్పారు. అహీం అనే సంస్థతో ఉగ్ర కార్యకలాపాల విస్తృతికి సిరాజ్, సమీర్ స్లీపర్ సెల్స్ ఏర్పాటు చేశారని దర్యాప్తు బృందాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. ముస్లిం మహిళలను వివాహం చేసుకున్న ఇతర మతస్తులను హతమార్చాలి అన్నది సిరాజ్ పథకంలో ఓ భాగమని నిర్ధారణలో తేలిందని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదం వైపు యువతను మళ్లించేందుకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారని ఐబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# ఐపీఎల్ తరహాలో ఆంధ్రాలో ఏపీఎల్ నిర్వహిస్తాం ఎంపీ కేశినేని చిన్ని కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏసీఐ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని, కార్యదర్శిగా ఎంపీ సానా సతీశ్, జాయింట్ సెక్రటరీగా విజయ్‌కుమార్, ట్రెజరర్‌గా దండమూరి శ్రీనివాస్ సహా 34 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. మూడేళ్ల పాటు ఈ కమిటీ సేవలందించనుంది.ఈ ఎన్నికలకు నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఎన్నికల



అధికారిగా వ్యవహరించారు. కాగా, ఉపాధ్యక్ష అభ్యర్థి నరసింహారావు నామినేషన్‌ను తిరస్కరించారు. సకాలంలో నామినేషన్ వేయకపోవడంతో తిరస్కరించినట్లు వెల్లడించారు. ఈ ఉపాధ్యక్ష పదవికి సెప్టెంబర్ 16వ తేదీన మళ్లీ ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ.. మూడేళ్లలో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎక్కువ మంది క్రీడాకారులను తయారుచేస్తామని.. ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని వెల్లడించారు. అసోసియేషన్ ప్రతిష్ట పెంచేలా పనిచేస్తామని అన్నారు.

# కుర్చీ వేయలేదని అలక కలెక్టర్‌పై సెటైర్లు మరో వివాదంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి

**కడప:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తనకు కుర్చీ ఇవ్వలేదని హంగామా చేసిన ఉదంతంపై కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తాజాగా స్పందించారు. కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో స్టేజిపై తనకు కుర్చీ వేయలేదని మాధవి రెడ్డి అలిగి.. అరగంటసేపు నిల్చొని వెళ్లిపోయారనే వార్త నిన్న వైరల్‌గా మారింది. తనకు సరైన మర్యాదలు చేయలేదని జేసీ అతిథి సింగ్‌పై కోప్పడ్డ వీడియో కూడా సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది. అయితే దీనిపై మాధవి రెడ్డి తాజాగా వివరణ ఇచ్చారు.కడప కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు తనను ఆహ్వానించారని మాధవి రెడ్డి తెలిపారు. అధికారుల ఆహ్వానం మేరకే తన కుటుంబసభ్యులతో కలిసి వెళ్లానని పేర్కొన్నారు. ఈ వేడుకలకు నాతో పాటు జిల్లాలోని పెద్దలు, విద్యాసంస్థల అధినేతలు, కుల, మత పెద్దలను ఆహ్వానించారని.. ఆ జాబితాకు సంబంధించిన వారికి కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బంది ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని తెలిపారు.



కానీ నిన్న స్వాతంత్ర్య వేడుకలకు వెళ్లే.. అక్కడ అతిథులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన స్థలంలో కూర్చునే అవకాశం లేదని చెప్పారు. మొత్తం కలెక్టరేట్ సిబ్బంది, పోలీసు అధికారులు, వాళ్ల సిబ్బందే ఆ కుర్చీల్లో కూర్చున్నారని వివరించారు. వారిని లేపించి తాను కూర్చోవడం పద్ధతి కాదని అనిపించిందని.. అందుకే నిల్చుని కార్యక్రమాన్ని వీక్షించి వెళ్లిపోయానని స్పష్టం చేశారు.ఇంత పెద్ద వేడుకకు అతిథులను పిలిచి.. వారు కూర్చోవడానికి వీలులేని విధంగా అరెంజ్‌మెంట్స్ చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు అని వ్యంగ్యంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారుల కుటుంబసభ్యులు చేసుకునే కార్యక్రమంగా, వాళ్ల పండుగగానే భావించి అక్కడి నుంచి వెనుది రిగానని వెటకారంగా చెప్పారు. దీన్ని చాలా గొప్పగా ఆలోచించి, సోషల్‌మీడియాలో అంత సమయం కేటాయించి పెద్ద చర్చ చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఎద్దేవా చేశారు.

# సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారీ

**అమరావతి :** ఏపీలోని కడప జిల్లా ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారీ కావడం సంచలనం సృష్టించింది. పలు దొంగతనాల కేసులో జైలులో ఉన్న దువ్వూరు మండలం జిల్లెలకు చెందిన అంతరాష్ట్ర దొంగ మహ్మద్ రఫీ శనివారం ఉదయం సబ్ జైలు నుంచి గోడ దూకి పారిపోయాడు.ఒక చోరీ కేసులో ఈనెల 13న రఫీని అరెస్టు చేసిన రాజుపాలెం పోలీసులు



నిందితుడిని ప్రొద్దుటూరు సబ్ జైలుకు తరలించగా ఇవాళ ఉదయం సబ్ జైలు నుంచి గోడ దూకి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ విచారణ ప్రారంభించి సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమాండ్ ఖైదీ రఫీ పరారీ కావడం పట్ల పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు ప్రారంభించారు.

# డీసీఎం ఆసక్తికర కామెంట్స్ నా కుమారుడిని అడ్వకేట్ చేస్తున్నా

**- డీసీఎం డీకే శివకుమార్**



**బెంగళూరు:** విద్యార్థి దశలో లా కోర్సు చేయాలని భావించానని కానీ చదువుకునేటప్పుడే పార్టీ టిక్కెట్ ఇచ్చిందని తన ఆశయం నెరవేర్చుకునేందుకు నా కుమారుడిని అడ్వకేట్ చేస్తున్నానని డీసీఎం డీకే శివకుమార్) తెలిపారు. గురువారం కనకపురలో నూతనంగా నిర్మించిన కోర్టు కాంప్లెక్స్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకూ రోజూ నోటీసులు వస్తుంటాయని, కనీసం నువ్వైనా అడ్వకేట్ కావాలని కుమారుడిని కోరానన్నారు.బెంగళూరు దక్షిణ జిల్లా న్యాయవాదులకు ఎలాంటి సమస్య వచ్చినా సోదరుడిలాగా సహకరిస్తానన్నారు. కనకపురలో 240మంది అడ్వకేట్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా అన్నారు. మా తాలూకాలో మీరు ప్రజాసేవ చేస్తున్నారని భావిస్తున్నా అన్నారు. 30ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా అన్నారు. ఎవరైనా తమ మూలాలను మరవరాదన్నారు.

# ముంబైలో భారీ వర్షం కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి



**మహారాష్ట్ర :** ముంబై ని భారీ వర్షం అతలాకుతలం చేసింది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ జలమయ మయ్యాయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.భారీ వర్షానికి ముంబై లోని విక్రోలిలో వర్ష నగర్ ప్రాంతంలోని జన్కళ్యాన్ సొసైటీలో శనివారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి . భారీగా మట్టి, రాళ్లు ఓ గుడిసెపై పడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. తెల్లవారుజామున 2:39 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ముంబై అగ్నిమాపక దళం , స్థానిక పోలీసులు, రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.ఇక భారీ వర్షానికి సియోన్, కుర్లా, చెంబూర్, అంధేరి సహా నగరం మొత్తం జలమయమైంది. సియోన్‌లోని కొన్ని ప్రాంతాల్లో మోకాలి లోతులో నీరు నిలిచిపోయింది. వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవేపై వాహనాలు నిలిచిపోయాయి. భారీగా వర్షపు నీరు చేరడంతో అంధేరి సబ్‌వేని అధికారులు మూసివేశారు. విక్రోలిలో 21 గంటల్లో 248.5 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలకు ముంబై ఎయిర్‌పోర్ట్‌లో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. పలు విమానాలు ఆలస్యం కాగా, మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నారు. మరోవైపు భారత వాతావణ శాఖ ముంబై నగరానికి అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ముంబై, రాయ్‌గఢ్‌లకు రెడ్ అలర్ట్ ఇచ్చింది.

# బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ రాహుల్ గాంధీ ఓటు అధికార్ యాత్ర



**బిహార్:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ నెల 17 నుంచి బిహార్‌లో ఓటు అధికార్ యాత్ర చేపట్టనున్నారు. రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన కొనసాగుతుందని ఎంపీ అఖిలేష్ సింగ్ తెలిపారు. ఈ మేరకు అన్ని సన్నాహాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది. అఖిల భారత కూటమిలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ సైతం రాహుల్‌తో కలిసి యాత్రలో పాల్గొంటారు. రాహుల్ గాంధీ దేశంలో ఓటును బలోపేతం చేయడానికి బయలుదేరారని కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటర్లను బలోపేతం చేయడానికి రాహుల్ గాంధీ ఓటర్ల హక్కుల యాత్రను చేపడుతున్నారు. ఆయన ప్రజా కోర్టుకు చేరుకుని, భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలంటే, ఇక్కడి ఓటర్లను బలోపేతం చేయాలని ప్రజలకు చెబుతారు. బీహార్‌లో ఓటర్ల జాబితాలో సవరణకు వ్యతిరేకంగా, ఓటర్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం ఒక ప్రజా ఉద్యమంగా మార్చడానికి యాత్ర జరుగుతోందని ఆయన అన్నారు. యాత్ర రోహ్తాస్ నుంచి మొదలై.. సెప్టెంబర్ ఒకటిన పాట్నాకు చేరుకుంటుందని వివరించారు.

# చషోటి గ్రామాన్ని సందర్శించిన జమ్ము కశ్మీర్ సీఎం బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన



**జమ్ము కశ్మీరు :** జమ్ము కశ్మీరులోని కిష్టార్ జిల్లాలో గురువారం కురిసిన కుండపోత వర్షానికి వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 60 మందికిపైగా మరణించగా 100 మందికిపైగా గాయపడ్డారు. చషోటీ గ్రామంలో గురువారం వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా చషోటి గ్రామాన్ని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు.మరోవైపు బాధిత కుటుంబాలకు జమ్ము కశ్మీర్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. విపత్తులో మరణించిన కుటుంబాలకు రూ.2లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు అందించనున్నట్లు తెలిపింది. ఇక ఈ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.లక్ష, తీవ్రంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.50 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.25 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.కిష్టార్ జిల్లాలో గురువారం కురిసిన ఆకస్మిక కుంభవృష్టికి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సహా దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు. 160 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. మరో 200 మంది వరకు గల్లంతయ్యారు. మారుమూల పర్వత ప్రాంతంలోని ఓ గ్రామంపై మేఘ విస్ఫోటం సంభవించి గ్రామాన్ని వరద ముంచెత్తినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని రక్షించేందుకు సహాయక బృందాలు గాలిస్తున్నాయి. మచైల్ మాతాదేవి యాత్రకు వెళ్లే మార్గంలో వాహనాలు వెళ్లగల చివరి గ్రామం చషోటీని కుంభవృష్టి ముంచెత్తినట్లు అధికారులు చెప్పారు. హిమాలయ పర్వత శ్రేణుల్లో కొలువై ఉన్న చండీమాత ఆలయంలో జరుగుతున్న వార్షిక మచైల్ మాత యాత్రలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు చషోటీ గ్రామానికి చేరుకున్నపుడు ఈ ఘటన జరిగింది.

# ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరు ఆదివారమే ఎంపిక

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామంతో దేశంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా దేశంలో సరికొత్త చర్చకు దారితీసింది. ఈలోగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ఖరారు చేయడంతో భారత చరిత్రలో ఇది రెండవ మధ్యంతర ఉపరాష్ట్రపతి ఎన్నికగా నిలుస్తుంది. ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున.. ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది. తాజాగా జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి.. నిర్ణయాధికారాన్ని కూటమి పెద్దన్న భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వానికే అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ నిర్ణయాధికారాన్ని కట్టబెడుతూ తీర్మానం కూడా చేశారు. అంటే పార్లమెంట్ ఉభయసభల్లో సభా నాయకులుగా ఉన్న ఈ ఇద్దరు ప్రభుత్వ శాసన వ్యూహాల్లో కీలక పాత్ర పోషిస్తున్నందున భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిని ఎన్నుకునే అధికారాన్ని కట్టబెట్టారు. అయితే బీజేపీలోని అత్యుతన్న నిర్ణయాత్మక విభాగం (బీజేపీ పార్లమెంటరీ బోర్డు) ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం ఈ నెల 17న (ఆదివారం) సాయంత్రం గం. 6.00కు సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో ఎవరున్నారన్న చర్చ ఊపందుకుంది.ఉపరాష్ట్రపతి ఎన్నిక పార్లమెంట్ ఉభయ సభల ఎంపీలు కలిసి ఓటు వేసే అరుదైన సందర్భాలలో ఒకటిగా నిలుస్తుంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ ఎన్నిక జరగనుంది. ఇటువంటి ఎన్నిక్లో పార్టీల సంఖ్యాబలాలు ముఖ్యమైనవి. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఎన్డీఏకు అత్యంత సౌకర్యవంతమైన ఆధిక్యం ఉంది. ఈ పరిస్థితుల్లో అధికార కూటమికి గెలుపు వ్యూహాలను పదునుపెట్టి సంఖ్యాబలాన్ని కూడగట్టాల్సిన అవసరం లేదు. కానీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో ఒక రాజకీయ సందేశాన్ని పంపాల్సి ఉంటుంది. ప్రాంతం, కులం, భావజాల మూలాలు, కూటమి లెక్కలను సమన్వయం చేయడంతో పాటు



ఇంకా అనేక సమీకరణాలను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది.ఎన్డీఏ సంఖ్యాబలంపార్లమెంటులో ఎన్డీఏ సంఖ్యాబలాన్ని ఒకసారి పరిశీలిస్తే.. రాజ్యసభలో బీజేపీకి 102 సీట్లు ఉండగా మిత్రపక్షాలైన జేడీ(యూ), ఏఐఏడీఎంకే, తెలుగుదేశం, ఎన్పీఎఫ్ మరియు ఇతర మిత్రపక్షాలతో కలిసి మొత్తం 239 సీట్లలో ఎన్డీయే బలాన్ని 132 సీట్లకు చేరింది. రాజ్యసభలో ఏడుగురు నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు వేయడానికి అర్హులు. సాధారణ పరిస్థితుల్లో నామినేటెడ్ ఎంపీలు అధికారక కూటమికే మొగ్గు చూపుతుంటారు. ఈ సంఖ్యను కూడా కలుపుకుంటే అధికార కూటమి సంఖ్య 139కు చేరుతుంది. మిగతా సభ్యుల్లో అటు అధికార, ఇటు ప్రతిపక్ష కూటముల్లో లేని తటస్థ రాజకీయ పార్టీలకు చెందిన పార్టీల నేతలు కూడా ఉన్నారు. వారిలో కొందరు అధికార కూటమికి మద్దతు పలికే అవకాశాలు సైతం లేకపోలేదు.ఇక లోక్‌సభలో బీజేపీకి 240 మంది సభ్యులు, మిత్రపక్షాల 53 సీట్లతో కలిపి మొత్తం 542 మందిలో ఎన్డీయే బలం 293కు చేరుతుంది. రెండు సభలు కలిసి ఓటు వేసినప్పుడు, విజయానికి అవసరమైన సింపుల్ మెజారిటీని ఎన్డీయే సులభంగా అధిగమిస్తుంది.కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి )లో కాంగ్రెస్ నుంచి 99 లోక్‌సభ ఎంపీలు, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మద్దతు కలిపినా సరే ఎన్డీఏ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టడం కష్టం.ఉపరాష్ట్రపతి పీఠం కీలకం, వ్యూహాత్మకం భారత ఉపరాష్ట్రపతి, పార్లమెంటులోని రాజ్యసభకు ఎక్స్-అఫీషియో చైర్మన్ కావడం వల్ల ఈ పదవికి అభ్యర్థిని ఎంపిక చేయడం అధికార కూటమికి వ్యూహాత్మకంగా మారుతుంది. ఎందుకంటే రాజ్యసభలో ప్రతిపక్షాలను అదుపుచేస్తూ సభా కార్యకలాపాలను సజావుగా నిర్వహించడంలో ఆ పదవిలో కూర్చునే వ్యక్తి శక్తి, సామర్థ్యాలు కీలకంగా మారతాయి. అన్నీ ఆలోచించి నాడు ఉపరాష్ట్రపతిగా జగ్‌దీప్ ధన్కడ్‌ను ఎంపిక చేసినప్పటికీ.. ఆయన తన అధికార పరిధిని అతిక్రమించి ప్రభావం చూపాలని ప్రయత్నించారనే ఊహాగానాలు చర్చలోకి వచ్చాయి. అప్పట్లో ఉత్తరాదిన హర్యానా, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపగలిగే శక్తి, సంఖ్యాబలం కలిగిన జాట్ సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని దగ్గర చేసుకునే ప్రయత్నాల్లో భాగంగా ఆ సామాజికవర్గంలో పలుకుబడి కల్గిన విద్యావంతుడు జగ్‌దీప్ ధన్కడ్‌ను ఎంపిక చేసినట్టు కథనాలు వచ్చాయి. గతాన్ని పక్కనపెట్టి.. వర్తమానంలోకి వస్తే.. కొత్త ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో మోదీ, నడ్డాలు ఎన్నికల లెక్కలు, అంచనాలు, ఊహాగానాలకు అతీతంగా ఆలోచించే అవకాశం ఉంది. కీలకమైన పదవుల విషయంలో బీజేపీ అగ్రనాయకత్వం అందరి ఊహలను తలకిందులు చేస్తూ.. ఎవరూ ఊహించని వ్యక్తులను చివరిక్షణాల్లో తెరపైకి తెచ్చిన ఉదాహరణలు కోకొల్లలు. ఈసారి ఉపరాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఎలాంటి సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తారన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో కాంగ్రెస్ సొంతంగా అధికారంలో ఉన్నప్పుడైనా, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (%ఖూూ%) పేరుతో కూటమిగా అధికారంలో ఉన్నప్పుడైనా, ఆ తర్వాత వచ్చిన %చీణూూ% ప్రభుత్వాలైనా.. గవర్నర్లుగా పనిచేసినవారినో, కేబినెట్ మంత్రులుగా ఉన్నవారినో ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా వివిధ నేపథ్యాల నుంచి వచ్చినవారు సైతం ఈ పదవిని నిర్వహించారు. మోదీ సారథ్యంలోని ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి తన కేబినెట్‌లో మంత్రిగా ఉన్న సీనియర్ నేత ఎం. వెంకయ్య నాయుడును ఉపరాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టారు. ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత జరిగిన ఎన్నికల్లో గవర్నర్‌గా పనిచేసిన జగ్‌దీప్ ధన్కడ్‌కు అవకాశం కల్పించారు. కానీ ఈసారి కచ్చితంగా ఈ తరహా నేపథ్యాలు కల్గినవారికే ఉపరాష్ట్రపతి పదవి ఇస్తారని ఊహించే పరిస్థితి లేదు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు ముగ్గురు మృతి, ఏడుగురికి గాయాలు

**బెంగళూరు:** వేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీ వెనుక వైపు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు మరణించారు. ఇద్దరు పిల్లలతో సహా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కేఎస్ఆర్టీసీకి చెందిన బస్సు బాగల్‌కోట్ నుంచి మంగళూరు వైపు వెళ్తున్నది. శుక్రవారం రాత్రి యల్లాపూర్‌లోని మావల్లి క్రాస్ వద్ద ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం కొంత ధ్వంసమైంది.కాగా, ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు మరణించారు. ఇద్దరు పిల్లలతో సహా ఏడుగురు గాయపడ్డారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు మృతులను బాగల్‌కోట్‌కు



చెందిన 40 ఏళ్ల నీలవ్వ హరదొల్లి, జాలిహాల్ గ్రామానికి చెందిన 30 ఏళ్ల గిరిజవ్వ బుదన్నవర్‌గా గుర్తించారు. 45 ఏళ్ల మరో మృతుడ్ని ఇంకా గుర్తించ లేదు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహా లను యల్లాపూర్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మరోవైపు గాయపడిన ఏడుగురిలో 7, 12 ఏళ్ల వయస్సున్న ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను హుబ్బళ్లిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బస్సు డ్రైవర్, కండక్టర్ స్వల్పంగా గాయప డినట్లు వివరించారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# భారత్‌కు చైనా మంత్రి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 16:** రెండు పొరుగు దేశాల మధ్య దీర్ఘ కాలంగా ఉన్న సరిహద్దు సమస్యపై చర్చించేందుకు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత్‌లో పర్యటించనున్నారు. అందులో భాగంగా సోమవారం ఆయన భారత్ చేరుకోనున్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌తోపాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ఆయన వేర్వేరుగా సమావేశం కానున్నారు. తూర్పు లడాఖ్‌లో 2020 సరిహద్దు ప్రతిష్టంభన తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ పర్యటన ఉపయోగపడనుంది.అదీకాక.. వచ్చే నెలలో చైనాలోని టియాంజిన్ వేదికగా షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు జరగనుంది. సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. అలాంటి వేళ.. చైనా విదేశాంగ మంత్రి భారత్ పర్యటనకు రావడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. మరోవైపు పొలిటికల్ బ్యూరో ఆఫ్ ది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా(సీపీసీ) సెంట్రల్ కమిటీలో వాంగ్ యీ సభ్యునిగా కొనసాగుతున్నారు.



అంతేకాకుండా చైనా ప్రత్యేక ప్రతినిధి హోదాలో ఆయన సరిహద్దు అంశాలపై చర్చించనున్నారు.ఆ క్రమంలో జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్‌తో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశం కానున్నారు. అలాగే ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తోనూ వాంగ్ యీ భేటీ కానున్నారు. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు వాంగ్ యీ.. ఆగస్ట్ 18 నుంచి 20వ తేదీ వరకూ భారత్‌లో పర్యటించనున్నారని స్పష్టం చేసింది. భారత్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పర్యటనతో ఇరుదేశాల మధ్య సరిహద్దులకు సంబంధించిన అంశాలు సరళీకృతమవుతాయనే వాదన సర్వత్రా వినిపిస్తోంది.

# యుద్ధానికి ముగింపు పలికేందుకు సిద్ధమే జెలెన్‌స్కీ కీలక ప్రకటన


**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశం తరువాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగించే దిశగా నిర్మాణాత్మక సహకారాన్ని అందించేందుకు తాను సిద్ధమేనని ప్రకటించారు. ట్రంప్‌తో సమావేశమయ్యేందుకు త్వరలో అమెరికా వెళ్లనున్న జెలెన్‌స్కీ ఈ కామెంట్ చేశారు. కేవలం కాల్పుల విరమణ కాకుండా శాంతిని నెలకొల్పేందుకు పుతిన్ సమగ్ర ఒప్పందాన్ని ఆశిస్తున్నట్టు ట్రంప్ జెలెన్‌స్కీకి తెలిపినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రకటనకు ప్రాధాన్యం ఏర్పడింది. సోమవారం అమెరికా వెళ్లనున్నట్టు జెలెన్‌స్కీ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకే వాషింగ్టన్ వెళుతున్నట్టు చెప్పారు. ఫిబ్రవరిలో శ్వేత సౌధంలోని ఓవల్ ఆఫీస్‌లో జరిగిన రసాభాస తరువాత జెలెన్‌స్కీ అమెరికా వెళ్లడం ఇదే తొలిసారి. అలాస్కాలో ఇటీవల ట్రంప్, పుతిన్ మధ్య జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిసిన విషయం తెలిసిందే. మీటింగ్ తరువాత తిరుగుప్రయాణంలో డొనాల్డ్ ట్రంప్ జెలెన్‌స్కీతో పాటు ఇతర ఐరోపా దేశాల నేతలతో



మాట్లాడారు. ఉక్రెయిన్ అధ్యక్షుడితో ఏకంగా గంటకు పైగానే చర్చించారు. కాల్పుల విరమణ ఒప్పందం బదులు పూర్తిస్థాయిలో శాంతి నెలకొల్పేందుకు పుతిన్‌తో వీలైనంత త్వరగా ఒప్పందం కుదుర్చుకోవాలని జెలెన్‌స్కీకి ట్రంప్ సూచించినట్టు తెలిసిందిఇక ట్రంప్‌తో సుదీర్ఘమైన చర్చ జరిగిందని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా, అమెరికా మధ్య త్రైపాక్షిక సమావేశం ఏర్పాటుకు కూడా తాను మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అంశంలో అమెరికా పాత్ర కూడా ముఖ్యమేనని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం రూపకల్పనకు సంబంధించి ప్రతి దశలో ఐరోపా దేశాల నేతలు కూడా పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. అమెరికాపై తనకు పూర్తి నమ్మకం లేదన్న విషయాన్ని జెలెన్‌స్కీ ఈ సూచనతో పరోక్షంగా చెప్పారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. కేవలం 24 గంటల్లో యుద్ధం ముగిస్తానని మాట ఇచ్చి మరీ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆయన అధ్యక్షుడై ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇక అలాస్కా మీటింగ్‌లో ఎలాంటి ఒప్పందాలు జరగకపోయినప్పటికీ ఇరు దేశాధీనేతల మధ్య కొంత మేర సఖ్యత, మరి కొంత ఆధిపత్య ధోరణుల ప్రదర్శనలు కనిపించాయి.

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పానన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు.



ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి.

---

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

## పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

## డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్16:** దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

---

# యువతకు వల వేసిన బీహార్ సిఎం

## కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన

## మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ



**పాట్నా,ఆగస్ట్16:** బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు- కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

---

# మానవత్వమా..

# ఏదీ నీ చిరునామా

గాజాలో పరిస్థితులు నరకం కంటే అధ్వానంగా మారాయని ఇటీవల రెడ్ క్రాస్ సంస్థకు చెందిన అంతర్జాతీయ కమిటీ చీఫ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలుగా కనిపిస్తున్నాయి. 'గాజా ప్రజలకు మనుషులుగా దక్కవలసిన కనీస గౌరవం కూడా లభించడం లేదు.. అది మనందరి మనస్సాక్షినీ కలచివేయాలి' అంటూ ఆక్రోశించిన ఆమె, పాలస్తీనియన్ల కష్టాలకు ముగింపు పలికేందుకు, ఇజ్రాయెల్ బందీల విడుదలకు ప్రపంచ దేశాలు మరింతగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. కానీ, జరుగుతున్నదేమిటి గాజాలో ఏడాదిన్నరగా కొనసాగుతున్న నరమేధాన్ని కళ్లప్పగించి చూడటం తప్ప యుద్ధాన్ని ఆపేందుకు గానీ, విధ్వంసకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు గానీ ప్రపంచ దేశాలు చేపట్టిన చర్యలు శూన్యం. దరిమిలా, యుద్ధపిపాసిగా మారిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మరింత పేట్రేగిపోతున్నారు.గాజాను తుడిచిపెట్టాలన్న ఏకైక లక్ష్యంతో ఆయన కొనసాగిస్తున్న జనహననానికి అడ్డూ అదుపూ లేకుండాపోతోంది. యుగాలు మారినా, కాలాలు మారినా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుంది. శత్రువు వెన్నుచూపి పారిపోతున్నప్పుడు, చేతిలో ఆయుధం లేనప్పుడు, శరణుజొచ్చినవారిని చంపరాదనేది ఒకప్పటి నియమం. ఈ ఆధునిక కాలంలోనూ ఇలాంటివి లేకపోలేదు. ముఖ్యంగా యుద్ధసమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను పేర్కొంటూ 1949 లో జెనీవా ఒప్పందం కొన్ని అదనపు సవరణలతో అమలులోకి వచ్చింది. యుద్ధసమయంలో పాటించవలసిన విధివిధానాలను ఈ ఒప్పందం విడమరచి చెబుతోంది. జనావాసాలపై దాడులు చేయకూడదని, చేతికి చిక్కిన శత్రువును చిత్రహింసల పాల్జేయరాదని, బందీలపై ఎలాంటి వైద్య, శాస్త్రపరమైన ప్రయోగాలు చేయరాదని%ో% ఇలా ఎన్నో నిబంధనలు ఈ ఒప్పందంలో చోటుచేసుకున్నాయి. జెనీవా ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలన్నీ వీటిని తూచ తప్పకుండా పాటించవలసిందే.కానీ, ఈ ఒప్పందంపై సంతకం చేసిన ఇజ్రాయెల్ మాత్రం వాటిని ఉద్దేశపూర్వకంగా కాలరాస్తోంది. గాజాలో ఆహారం కోసం సహాయ పంపిణీ కేంద్రాలవద్దకు వెళ్తున్న అన్నార్తులపై కాల్పులు జరిపి, 25 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం ఇందుకు తాజా ఉదాహరణ. ఈ తరహా కాల్పులలో ఇప్పటికే వెయ్యి మందికి పైగా ప్రాణాలు



కోల్పోయినట్లు అంచనా. హమాస్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలయ్యాక గాజాలో ఇప్పటివరకూ 70వేల మందికి పైగా కన్నుమూసినట్లు పత్రికలు, వార్తాప్రసార సాధనాలు ఘోషిస్తున్నాయి. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో క్షతగాత్రులైనవారి సంఖ్య లక్షల్లోనే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అంతర్జాతీయ మానవతావాద సంస్థలు అందించే సహాయంపైనా నిన్నమొన్నటివరకూ ఆంక్షలు విధించిన ఇజ్రాయెల్, ఇప్పుడు కనికరించి, అందుకు సరేనన్నా, హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పొట్లాలకోసం పరుగెడుతున్నవారిని కాల్చి చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతోంది.నాలుగు రోజుల క్రితం గాజాలోని అల్ షిఫా ఆసుపత్రిపై బాంబు దాడులు జరిపి, ప్రముఖ వార్తాసంస్థ అల్ జజీరాకు చెందిన నలుగురు జర్నలిస్టులను పొట్టనబెట్టుకుంది. పాత్రికేయుల ప్రాణాలు తీసినందుకు క్షమాపణ చెప్పవలసిందిపోయి, ఆ నలుగురిలో ఒకరు హమాస్ ఉగ్రవాది అంటూ బురదజల్లడం నెతన్యాహు ప్రభుత్వానికే చెల్లింది. పైపెచ్చు, హమాస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడం మినహా తమకు మరో మార్గం లేనందున దాడులు తీవ్రతరం చేశామని, ఈ విషయాన్ని అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడికి కూడా చేరవేశామన్న నెతన్యాహు ప్రకటనను గమనిస్తే, ట్రంప్ పచ్చజెండా ఊపిన పిమ్మటే అల్ జజీరా జర్నలిస్టులను ఇజ్రాయెల్ హతమార్చిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉక్రెయిన్ పై రష్యా అధినేత సాగిస్తున్న దమనకాండను పదేపదే ఖండిస్తున్న ట్రంప్, గాజాపై తన మిత్రదేశమైన ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలపై నోరు మెదపకపోవడం శోచనీయం.తాను అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టడానికి ముందే రష్యా -ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాలు ఆగిపోవాలని, లేదంటే ఊరుకోనని బీరాలు పలికిన పెద్దమనిషి, ఈ ఏడు నెలలుగా చేసిందేమీ లేకపోగా నోబెల్ శాంతి బహుమతి తనకు దక్కడం లేదని ఆక్రోశించడాన్ని చూసి ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు.

# కిన్నెరసానికి భారీగా వరద



**పాల్వంచ(భద్రాద్రి కొత్తగూడెం):** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. శుక్రవారం 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్‌జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు.డ్యాం సామర్థ్యం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# అసంపూర్తి కాల్వలను వెంటనే పూర్తి చేయాలి : తుమ్మల వీరారెడ్డి



**నల్లగొండ రూరల్, ఆగస్టు 16 :** సంవత్సరాలు గడిచినా బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాకపోవడం సిగ్గుచేటని, అసంపూర్తిగా వదిలేసిన కాల్వల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన కాల్వలను సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులను గాలికి వదిలేసి గాలి మోటారులో తిరుగుతున్నారన్నారు. శ్రీశైలం స్వరంగ మార్గం పూర్తి చేస్తామని చెప్పి, కనీసం చనిపోయిన వ్యక్తుల శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి నెలకొన్నదని విమర్శించారు.బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ క్రింద కాల్వలు ఒక్కటి కూడా పూర్తి చేయలేదని, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసమర్థత వల్లే కాల్వలు పూర్తి కావడం లేదని దుయ్యబట్టారు. ఎస్-ఎల్‌బీసీ కింద పిల్ల కాల్వలను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నిరంధించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, మచ్చా యాదయ్య, రైతులు మచ్చ యాదయ్య, పందుల భిక్షం, దొడ్లపాటి ప్రతాపరెడ్డి, నాంపల్లి యాదయ్య, ఈర్ల నాగేశ్, పీర్ల రాంబాబు, దొడ్లపాటి నర్సిరెడ్డి, దైద భూషణ్ రెడ్డి, కాసర్ల రమాశంకర్, ఎరకలి నరసింహ పాల్గొన్నారు

# జలదిగ్బంధంలోనే వన దుర్గామాత ఆలయం

## ఘనపూర్ ఆనకట్టను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, ఆగస్టు 16 :** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత ఆలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తోడు సింగూర్ ప్రాజెక్టు నుండి ఐదు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గ ప్రాజెక్ట్ నిండుకొని పొంగిపొర్లుతుంది. దీంతో దుర్గామాత ఆలయం ముందు నుండి పెద్ద ఎత్తున మంజీరా ప్రవహిస్తుంది. దీంతో గత రెండు రోజుల క్రితం దుర్గామాత ఆలయం మూసివేశారు. ఆలయం వైపు పెద్ద ఎత్తున మంజీరా పరవళ్లు తొక్కుతుండడంతో అటువైపు ఎవరు వెళ్లకుండా పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. మంజీరా పెద్ద ఎత్తున పరవళ్లు తొక్కుతుం డడంతో ఈ అపురూప దృశ్యాన్ని తిలకించడానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏడుపాయలకు చేరుకొని ఘనపూర్ ఆనకట్ట నీటి ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఆలయం వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌కు సూచించారు.ఆలయం వైపు ఎవరు వెళ్లకుండా చూడాలని పోలీసులు, అధికారులను ఆదేశించారు. మంజీరా ఉధృతికి సంబంధించిన వివరాలను పాపన్నపేట తహసీల్దార్ సతీష్ ను అడిగి తెలుసుకున్నారు. మంజీరా ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని పునః ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు..

# శ్రీశైలం ఆలయానికి పోటెత్తిన భక్తులు

## 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్



**శ్రీశైలం :** వరుసగా సెలవులు రావడంతో.. అటు భక్తులు, ఇటు పర్యాటకులు శ్రీశైలం పయనమవుతున్నారు. ఇప్పటికే వేల మంది భక్తులు, పర్యాటకులు శ్రీశైలం దారి పట్టారు. దీంతో శ్రీశైలంకు వెళ్లే దారులు వాహనాలతో నిండిపోయాయి. ఐదు కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. శ్రీశైలం స్విచ్ యార్డ్ వరకు వాహనాలు బారులు తీరాయి. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో.. ఆ అందాలను వీక్షించేందుకు పర్యాటకులు తమ వాహనాలను ఎక్కడంటే అక్కడ ఆపడంతో.. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తారు. దిగువకు లక్షా 33 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.1 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 199.73 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్‌కు 65,824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ఖజానా జ్యువెలర్స్ దోపిడీ మిస్టరీకి తెరదించిన పోలీసులు బిహార్ గ్యాంగ్ అరెస్ట్




**హైదరాబాద్:** చందానగర్‌లో జరిగిన ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో సంబంధమున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాటు తుపాకులు, బులెట్లు, గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7గురు నిందితులు ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో వెల్లడించారు.మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం, ఆగస్టు 12న చందానగర్ ఖజానా జ్యువెలరీలో దోపిడీకి పాల్పడిన ముఠాలో ముఖ్య నిందితులు దీపక్, ఆశిష్‌లను పుణెలో పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఈ ఘటనకు సంబంధించి ఏడుగురు నిందితులను గుర్తించగా.. వీరంతా బీహార్‌కు చెందిన సివాన్ గ్యాంగ్, సారక్ గ్యాంగ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ముఠా ఇరవై రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సుమారు 10 నగల దుకాణాల్లో రెక్కీ నిర్వహించింది.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై వేటు తప్పదా




**హైదరాబాద్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తెలంగాణ పీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. రాజగోపాల్ వ్యాఖ్యలను పరిశీలించామని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు. ఆయన గురించి క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎందుకు అలా మాట్లాడారు..? ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో తెలుసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.తనకు మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తితో.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై గతంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలకు పాల్పడిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ తన భాష మార్చుకోవాలంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని సూచించారు. మరో మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి అని, ఆ తర్వాత ఎవరన్నది అప్పుడు చూడొచ్చునన్నారు. అందరం కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రమంత దుమారం రేపడంతో.. కాంగ్రెస్ అధిష్టానం స్పందించింది. ఈ మేరకు ఆయన వ్యాఖ్యలు పీసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# కోదాడ సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం ఆరుగురి అరెస్ట్




**సూర్యాపేట:** కోదాడలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంను సీసీఎస్ పోలీసులు చేధించారు. కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ కె.నరసింహ చెప్పారు. మొత్తం 44 చెక్కులకు 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి రూ.9 లక్షల 30 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఆరోగ్య సమస్యలతో సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాలు మార్చేసిన ముఠా ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించి నొక్కేసిందని ఎస్పీ నరసింహ వివరించారు. గత కొంతకాలంగా సదరు ముఠా పలువురి సీఎంఆర్ఎఫ్ నిధులను కాజేస్తుందని గుర్తించారు. ఈ క్రమంలో కోదాడ నియోజక వర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అయితే సీఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజాప్రతినిధి కార్యాలయానికి చేరుకుంటాయి. అయితే వీటిని ఆయన కింద పనిచేసే సిబ్బంది పంపిణీ చేస్తామని చెప్పి తీసుకుంటుంది. ఆ తర్వాత అప్లై చేసుకున్నవారిని కాదని ఇంటి పేరుకు దగ్గరగా పోలి ఉన్న వ్యక్తుల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్ మార్చి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా తమకు చెందిన ముఠాలోని ఓ వ్యక్తి ఖాతాలోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ముఠా.. గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసుకుని వాటాలు పంచుకుంటున్నట్లు విచారణలో వెలుగుచూసిందని ఎస్పీ నరసింహ వివరించారు.

# నేరాన్ని అంగీకరించిన డాక్టర్ నమ్రత ఏబీఎన్ చేతిలో కీలక రిపోర్ట్




దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ సెంటర్‌ను స్థాపించాను. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. నా రెండవ కుమారుడు జయంతి కృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశాము. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేశాము. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపాము. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశాము. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించాము. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నా మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చాను. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా.. నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరిం చారు.అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేశాను. సరోగసి కేస్ షీట్లు మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచాను. నా కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో భద్రపరిచాను. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని నమ్మించాను' అని అంది.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం : పిట్టల అశోక్ ముదిరాజ్



**బీబీనగర్, ఆగస్టు 16 :** కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, చార్జిషీట్ విడుదల కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ ముదిరాజ్ అన్నారు. బీబీనగర్ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోలి సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో చార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ.. ఎన్నికలల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావొస్తున్నా ప్రచార ఆర్భాటాలు తప్పా పని చేసింది ఏమి లేదని విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమస్య ఉన్నచోటికి వచ్చి ఫొటోలు దిగడం, శిలాఫలకాలు వేయడం తప్పా పూర్తిచేసిన పని ఒక్కటీ లేదన్నారు. పట్టణ కేంద్రంలో మురికి నీరు చెరువులో కలుస్తుందని సంవత్సర కాలంగా పోరాడుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు.బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించామని, వాటికి చిన్నపాటి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిని డబుల్ రోడ్డుగా మార్చాలన్నారు. పట్టణ కేంద్రంలో ఓ దాత ఇచ్చిన ఆరు ఎకరాలు భూమి ఆక్రమణలకు గురైందని, ఆ స్థలంపై విచారణ జరిపి ఆక్రమణలు తొలగించాలని కోరారు. అదేవిధంగా బీబీనగర్ ఎయిమ్స్??లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. బీబీనగర్ పట్టణం చుట్టుపక్కల ఉన్న అనేక వెంచర్ల నుండి గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన 10 శాతం భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరుకు బోరు నీళ్లు కలిపి సరఫరా చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యం కరాబ్ అవుతుందని దుయ్యబట్టారు. బీబీనగర్ పెద్ద చెరువు కింద బుంగ ఏర్పడిందని దానిని రిపేర్ చేయాలన్నారు. ఇలా చెప్పుకు ంటూపోతే అనేక సమస్యలు ఉన్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే అణచివేసే కార్యక్రమం మంచిది కాదన్నారు. పోలీసులను పెట్టి చార్జ్‌షీట్ విడుదల కార్యక్రమా న్ని అడ్డగించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమృతం శివకుమార్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, కట్ట నరేశ్, కాట్రోత్ శివ, జాని, మిట్టు, పేరబోయిన నరేశ్ యాదవ్, పంజాల మహేశ్ గౌడ్, కుశంగుల మురళి, బోయిన కృష్ణ, ఉడుత మహేశ్, కుశంగుల రాము, మరి శ్రీకాంత్, జాడ సంతోశ్ పాల్గొన్నారు.


# బనకచర్ల కోసమే కాళేశ్వరం లేదంటున్న రేవంత్ : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి




**సూర్యాపేట, ఆగస్టు 16 :** ఏపీ ప్రభుత్వం నిర్మించబోయే బనకచర్ల ప్రాజెక్ట్ కోసమే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ లేదంటున్నడని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. చంద్రబాబు, రేవంత్‌ల బనకచర్ల వ్యాఖ్యలపై శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. నిన్న రేవంత్ మాట్లాడిన తీరు చంద్రబాబు ప్రసంగానికి కొనసాగింపే అన్నారు. గోదావరిలో నీళ్లు లేవని చెప్పకుండా కాళేశ్వరం లేదని చెప్పడం అంటే కేవలం బనకచర్లకు మద్దతు ప్రకటించడమే అన్నారు. కాళేశ్వరం నుంచి 240 టీఎంసీలకు పైగా నీళ్లను వాడుతున్నామని చెప్పాల్సింది. ఇది చెప్పలేదంటే బనకచర్లకు అనుమతిస్తున్నట్లే అని స్పష్టమవుతుందన్నారు. బనకచర్ల కట్టి తీరుతామన్న చంద్రబాబుకు అనుకూలంగానే కాళేశ్వరంలో మాకు నీళ్లు అవసరం లేదు అన్నట్లు ఉందన్నారు. ఇది ముమ్మాటికి తెలం గాణ ప్రజలకు మోసం చేయడానికే అన్నారు. పంపుహౌస్‌లను ప్రారంభించారంటే కాళేశ్వరం బాగున్నట్లేగావాస్తవంగా గోదావరిలో మిగులు నీళ్లు లేవు. పక్క రాష్ట్రంలో కట్టే ప్రాజెక్టును వ్యతిరేకించాలి. కానీ రేవంత్ మాత్రం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ ని ఇక్కడ చదివి వినిపించినట్లు తెలిపారు. బనకచర్లకు అనుమతులు రావాలంటే కాళేశ్వరంను రికార్డులో నుంచి మాయం చేయాలనే కుట్ర అని దుయ్యబట్టారు. చంద్రబాబు కుట్రలో భాగంగానే ఇక్కడ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై ఉన్న నంది మేడారం, కన్నేపల్లి గాయత్రి పంప్ హౌస్‌లను ప్రారంభించారంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతా బాగున్నట్లేగా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ద్వారా గత ఎనిమిది పంటలకు ఇస్తామంటూ కొత్త పాట అందుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని కన్నేపల్లి పంపు హౌస్‌ను ప్రారంభించి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వాల న్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ చెప్పిందంతా అబద్ధం అని రుజు వైందన్నారు. వర్షపు నీళ్లతో రైతాంగం పంటలు వేసుకుంటున్నట్లు తెలిపారు. కొద్ది రోజులైతే నీళ్లు లేక మళ్లీ పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తదన్నారు. నందిమేడారం పంపు ఆన్ చేస్తే మిడ్ మానేరుకు నీళ్లొచినయ్. అట్లనే మిగతా పంపులు ఆన్ చేస్తే సూర్యాపేటకు కూడా నీళ్లు వస్తాయని తెలిపారు. వారు ప్రారంభించిన పంప్ హౌస్ లన్ని కాళేశ్వరంలో భాగమే అన్నారు.ఏ పేరు పెట్టినా పర్వాలేదు..నీళ్లివ్వండినాలుగేళ్లుగా సూర్యాపేటకు వచ్చింది కాళేశ్వరం జలాలే అన్నారు. ఇప్పుడొచ్చే నీళ్లకు ఏ పేరు పెట్టినా పర్వాలేదు కానీ ఒక ఎకరం ఎండిపోకుండా నీళ్లు ఇవ్వాలన్నారు. చంద్రబాబు తానా రేవంత్ తందనాలు ఆడుతున్నాడన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బనక చర్లను వ్యతిరేకించి తీరాలన్నారు. గోదావరిపై ఇంకో ట్రిబ్యునల్ వచ్చినా తర్వాతనే ఏపీ ప్రాజెక్టులకు అనుమతించాలి. ఎట్టి పరిస్థితిలో ఇప్పుడున్న నీళ్ల మీద ప్రాజెక్ట్ కట్టడానికి వీలు లేదు. గోదావరిలో మనకిచ్చిన హక్కుల ప్రకారమే మనం కాళేశ్వరం నీళ్లు వాడుతు న్నాం. ఈ విషయాన్ని మాట్లాడకుండా రేవంత్ దాచి పెట్టడం, కేసీఆర్‌ని విమర్శించడం సరికాదన్నారు. చంద్ర బాబుకు వంత పాడుతున్న రేవంత్ తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తుండన్నారు. వ్యవసాయ మోటార్లకు బీఆర్ఎస్ ఇచ్చిన పద్ధతుల్లోనే నిరంతరం విద్యుత్ అందించాలన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు సరిపడా నీళ్లందించాలి డిమాండ్ చేశారు.

# ఆస్ట్రేలియా తొలి కోచ్ 'గ్రేటెస్ట్ ఓపెనర్' సింప్సన్ ఇకలేరు

ఆస్ట్రేలియా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన మాజీ కెప్టెన్ బాబ్ సింప్సన్ కన్నుమూశాడు. టెస్టుల్లో ఆసీస్ ఆధిపత్యంలో కీలక పాత్ర పోషించిన ఈ ఆల్‌రౌండర్.. అనారోగ్యంతో 89 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచాడు. సిడ్నీలోని తన నివాసంలో సింప్సన్ మరణించాడని ఆస్ట్రేలియా క్రికెట్ వెల్లడించింది. ఒక లెజెండరీ ఆటగాడిని కోల్పోయామని ట్వీట్ చేసింది ఆసీస్ బోర్డు.'టెస్టు జట్టు సారథి, కెప్టెన్, కోచ్, జాతీయ సెలెక్టర్.. ఇలా ఎన్నో పాత్రల్ని పోషించిన బాబ్ సింప్సన్ ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఒక శిఖరం లాంటివాడు. మా దేశంలో క్రికెట్ అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశాడు. ఒక దిగ్గజ ఆటగాడిని కోల్పోయాం. ఈ బాధాకరమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు సానుభూతి తెలియజేస్తున్నాం' అని క్రికెట్ ఆస్ట్రేలియా పోస్ట్‌లో వెల్లడించింది. పదహారేళ్లకే అరంగేట్రం విధ్వంసక ఆటగాడిగా పేరొందిన బాబ్ సింప్సన్ పదహారేళ్లకే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. న్యూ సౌత్ వేల్స్ జట్టు తరుపున ఆడిన అతడు లెగ్ స్పిన్నర్ కూడా. దేశవాళీలో ఆల్‌రౌండర్‌గా సత్తా చాటిన సింప్సన్ 1957లో జాతీయ జట్టుకు ఎంపిక య్యాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో శుభారంభాలు ఇస్తూ అనతికాలంలోనే విలువైన ఓపెనర్‌గా పేరు గడించాడు. 29 టెస్టుల్లో ఆస్ట్రేలియాకు సారథ్యం వహించిన సింప్సన్ 1968లో



రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే.. జట్టుకోసం 1977లో మళ్లీ జెర్సీ వేసుకున్నాడు. అప్పుడు అతడి వయసు 41 ఏళ్లు. మొత్తంగా 62 టెస్టుల్లో 46.81 సగటుతో రాణించాడు. స్లిప్‌లో చురుకైన ఫీల్డర్‌గా ప్రశంసలు అందుకున్న ఈ వెటరన్.. ఈ బాధాకంమైన సమయంలో లెగ్ స్పిన్‌తో బ్యాటర్లను బురిడీ కొట్టిస్తూ 71 వికెట్లు తీశాడు.వీడ్కోలు తర్వాత 1986లో కోచ్‌గా పగ్గాలు చేపట్టాడు సింప్సన్. మరుసటి ఏడాదే జాతీయ సెలెక్టర్‌గా జట్టు ఎంపికలో కీలక పాత్ర పోషించాడు. క్రమశిక్షణ, కష్టపడేతత్వం కలిగిన ఆటగాళ్లనే తీసుకునే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు సింప్సన్. అతడు సెలెక్టర్‌గా ఉన్నప్పుడే డేవిడ్ బూన్, డీన్ జోన్స్ స్టీవ్ వా, మెర్వ్ హ్యూస్ స్టార్లు ఆసీస్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్ తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు

స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది.ఎవరికి వర్తిస్తుంది?ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి




రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.పాసు ఎలా కొనాలి?వార్షిక ఫాస్టాగ్ పాసు టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# పొట్టి క్రికెట్‌లో నయా సంచలనం ఎవరీ 'రాకెట్ రాహుజా

దేశవాళీ క్రికెట్‌లో మెరుపులు మెరిపించి ఆపై ఐపీఎల్‌తో టీమిండియా తలుపు తట్టిన కుర్రాళ్లు చాలామందే. ఇషాన్ కిషన్, యశస్వీ జైస్వాల్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్.. తదితరులు తమ విధ్వంసక ఆటతో జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. తాజాగా ఈ జాబితాలో యువ కెరటం తుషార్ రాహుజాచేరడం ఖాయమని పిస్తోంది. టీ20 ఫార్మట్‌లో జరిగిన తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు పరుగుల వరద పారించాడు. బౌలర్ ఎవరైనా అతడు బౌండరీల మోత మోగించిన తీరుకు మాజీలు సైతం ఫిదా అయ్యారనుకో.ఐపీఎల్‌లో వరల్డ్ క్లాస్ బ్యాటర్లను వణికించిన వరుణ్ చక్రవర్తి, అశ్విన్ వంటి మేటి స్పిన్నర్లకు చుక్కలు చూపించాడీ హిట్టర్. టీఎన్‌పీఎల్‌లో వీరకొట్టుడుతో విరుచుకుపడిన డాషింగ్ బ్యాటర్ తమ జట్టు తిరుప్పూర్ తమిజాన్స్‌తొలిసారి విజేతగా నిలవడంలో కీలకమయ్యాడు. అందుకే.. కామెంటేటర్లు, అభిమానులు ముద్దుగా రాకెట్ రాహుజా అనే పేరుతో పిలుచుకుంటున్నారు. ప్రస్తుతం బుచ్చిబాబు టోర్నమెంట్‌లో తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడీ యంగ్‌స్టర్.'ఐపీఎల్‌లో ఆడాలనేది నా డ్రీమ్. అందుకోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నా. పద్దెనిమిదో సీజన్లో ప్రియాన్ష్ ఆర్య తరహాలో విధ్వంసక బ్యాటింగ్ చేయగలను. కానీ, దురదృష్టవశాత్తూ అవకాశం దక్కలేదు. దాంతో, వేలం తర్వాత నా ఆటను మెరుపుపరుచుకోవడంపై దృష్టి సారించాను. ప్రస్తుతానికి బుచ్చిబాబు టోర్నమెంట్, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో



రాణించడమే లక్ష్యంగా పెట్టుకున్నా' అని చెబుతున్నాడీ తుషార్. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో మిడిలార్డర్ బ్యాటర్‌గా అదరగొడుతున్న ఈ యువకెరటం నిలకడగా రాణిస్తున్నాడు. ఈ లీగ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో ఐపీఎల్ వేలానికి సిద్ధమేనని చాటుతున్నాడు తుషార్.'నేను భారత మాజీ సారథి ధోనీకి వీరాభిమానిని. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఫినిషర్‌గా అతడి ఆట అద్భుతం. మాథ్యూ హేడేన్ సీఎస్కేకు ఆడిన రోజుల్లో నెట్స్‌కు వెళ్లి చూసేవాడ్ని. ఫాస్ట్ బౌలర్లపై అతడు ఆధిపత్యం చెలాయించడం చూసి నేను అలానే చెలరేగాలని అనుకునే వాడిని. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ గేమ్ కూడా చాలా నచ్చుతుంది' అంటున్న తుషార్ ఏదో ఒకరోజు ఐపీఎల్ ప్రదర్శనతో టీమిండియా జెర్సీ వేసుకోవాలని ఆరాటపడుతున్నాడు.క్రీజులో ఉంటే..నిండా పాతికేళ్లు కూడా లేని తుషార్ అమ్ములపొదిలో ఎన్నో షాట్లు ఉన్నాయి. కవర్ డ్రైవ్, అప్పర్ కట్, స్వీప్ షాట్లతో అలరించే ఈ విధ్వంసక ఈ లెఫ్ట్ హ్యాండర్ క్రీజులో ఉంటే చాలు బౌలర్లు హడలెత్తిపోతారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్, అశ్విన్‌లు సైతం అతడిని కట్టడి చేయలేక చేతులెత్తేశారు. మొత్తంగా 9 మ్యాచుల్లో 185.55 స్ట్రయిక్ రేటుతో 488 పరుగులు సాధించాడీ పవర్ హిట్టర్. జూలై 7న జరిగిన ఫైనల్లో అశ్విన్ సారథ్యంలోని దిండిగుల్ డ్రాగన్స్‌పై 77 రన్స్‌తో విజృంభించిన తుషార్ జట్టు టైటిల్ కలను నిజం చేశాడు. అంతేకాదు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును తన్నుకుపోయాడు.

# ఐపీవోకి ఆర్ఎస్‌బీ రిటైల్ రూ.1,500 కోట్ల నిధుల సేకరణలో సంస్థ

ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీపీ రాయల్, వాల్యూ జోన్ హైపర్




మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# అమ్మాయిలు అదుర్స్

**ఆసీస్‌పై రెండో వన్డేలోనూ భారత్ గెలుపు**

**మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ కైవసం**

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. టీ20 సిరీస్‌లో నిరాశపరిచిన రాధా యాదవ్ సారథ్యంలోని భారత 'ఏ' జట్టు.. వన్డేల్లో మాత్రం మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 ఆధిక్యంతో నిలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన రెండో వన్డేలో భారత అమ్మాయిలు.. 2 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని అందుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 266 పరుగుల ఛేదనను యువ భారత్.. 49.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. తొలి వన్డేలోనూ మెరిసిన ఓపెనర్ యస్తికా భాటియా (66) మరోసారి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడగా రాధా యాదవ్ (60) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కింది. ఆఖర్లో తనూజా కన్వర్ (50) అర్ధ శతకంతో మెరవగా ప్రేమా రావత్ (32లి) అద్భుతంగా పోరాడి భారత్‌కు విజయాన్ని అందించారు. 193 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయిన దశలో.. తనూజా,



రావత్ జోడీ 8వ వికెట్‌కు 68 పరుగులు జోడించి గెలుపును ఖాయం చేసింది. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్.. నిర్ణీత ఓవర్లలో 265/9 రన్స్ చేసింది. అలిస్సా హీలి (91) తృటిలో శతకం కోల్పోగా కిమ్ గార్త్ (41) రాణించింది. భారత బౌలర్లలో మిన్ను మణి (3/46), సైమా ఠాకూర్ (2/30) ఆతిథ్య జట్టు బ్యాటర్లను కట్టడిచేశారు.

# జీఎస్టీ 2.0 సగానికి తగ్గనున్న స్లాబులు

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని హేతుబద్ధీకరించనున్నారు. దీంతో ఇప్పుడున్న ట్యాక్స్ స్లాబులు సగానికి తగ్గిపోనున్నాయి. 2 పన్ను రేట్లనే ఉంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది మరి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. వచ్చే నెలలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీన్ని తేల్చనున్నట్టు సంబంధిత ఉన్నతాధికార వర్గాలు చెప్తున్నాయి. రకరకాల కేంద్ర, రాష్ట్ర స్థాయి పన్నులను కలిపి 2017 జూలై 1 నుంచి దేశంలో జీఎస్టీని అమల్లోకి తెచ్చిన సంగతి విదితమే.5-18 శాతం స్లాబులేజీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే ఈ ఏడాది దీపావళికల్లా కొత్త జీఎస్టీ విధానాన్ని తీసుకురావాలని మోదీ సర్కారు చూస్తున్నది. ఇందులో భాగంగానే పన్ను స్లాబులను కేవలం 5, 18 శాతాలకే పరిమితం చేయాలని నిర్ణయించారు. శుక్రవారం భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మేరకు సంకేతాలిచ్చారు. కాగా, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సారథ్యంలోని జీఎస్టీ కౌన్సిల్ జరిపే సమావేశంలో ఆమోదముద్ర పడితే 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నాయి. మిగతా (పొగాకు, ఇతర లగ్జరీ వస్తూత్పత్తులు) వాటిపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ పడుతుంది. ఈ శ్రేణిలో కేవలం 5-7 వస్తూత్పత్తులే (పొగాకు, లగ్జరీ కార్లు, బైకులు మొదలైనవి) ఉన్నాయంటున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌పైనా గరిష్ఠ జీఎస్టీనే




పడుతుందని చెప్తున్నారు.ఇదీ సంగతి..ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.ప్రజలకు లాభమెంత ఇప్పుడున్న జీఎస్టీ స్లాబుల్లో 18 శాతం చాలా కీలకం. జీఎస్టీ వసూళ్లలో ఈ ఒక్క స్లాబు నుంచి వచ్చే ఆదాయం వాటానే 65 శాతంగా ఉన్నది మరి. జీఎస్టీ 2.0లో ఈ స్లాబును యథాతథంగానే ఉంచుతుండటం గమనార్హం. అంటే ప్రస్తుతం ఈ స్లాబులో ఉన్న వస్తూత్పత్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు వస్తున్న ఆదాయానికి ఢోకా లేదన్నమాట. ఫలితంగా వాటి వినియోగదారులకు ఇకపైనా ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎంతకు కొంటున్నారో.. కొత్త జీఎస్టీ విధానంలోనూ వాటి కోసం అంతే చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మోదీ సర్కారు గొప్పగా జనాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించబోతున్నామని, దీపావళి కానుక అంటూ ఊదరగొడుతుండటం అంతా ఉత్తదే. మెజారిటీ వినియోగదారులకు జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల ఒనగూరుతున్నదేమీ లేదన్నది తేటతెల్లమైపోయింది. అలాగే ప్రస్తుతం పేద, మధ్య తరగతి వర్గాలు కొంటున్న 5 శాతం స్లాబులోని వస్తూత్పత్తులపై పన్ను భారం అలాగే ఉంటుంది.ఇక పొగాకు, ఆన్‌లైన్ గేమింగ్స్, లగ్జరీ బైకులు, కార్లు ఇతర వస్తూత్పత్తులపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ ఉండనే ఉంటున్నది. దీంతో కొత్త జీఎస్టీ విధానం వచ్చి పన్ను స్లాబులు తగ్గినా మొత్తం పన్ను భారం మాత్రం ఇప్పుడున్నట్టుగానే ఆయా కొనుగోలుదారులపై 88 శాతంగానే ఉంటుందన్న అంచనాలున్నాయి. దీంతో 12 శాతం, 28 శాతం స్లాబులను తీసేయడం వల్ల నష్టపోతున్న ఆదాయం అంతంత మాత్రమేనని పలువురు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తుండటం గమనార్హం. నిజానికి జీఎస్టీ వసూళ్లలో ఇప్పుడు 12 శాతం స్లాబు ద్వారా 5 శాతం, 28 శాతం స్లాబు ద్వారా 11 శాతం ఆదాయమే వస్తున్నది. ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ స్లాబుల తగ్గింపు జిమ్మిక్కులకు ఈ లెక్కలన్నీ నిదర్శనం. అలాగే బంగారం, వజ్రాలు, ఇతర విలువైన రత్నాలపై జీఎస్టీ యథాతథంగానే ఉండనున్నది. దీంతో స్థూలంగా జీఎస్టీ స్లాబుల సవరణతో సగటు సాధారణ వినియోగదారునికి కేంద్రంలోని మోదీ సర్కారు చేకూర్చే లబ్ధి ఏమీ లేదని తేలిపోయింది. దీపావళి కానుక తుస్సే.

# ఆసియాకప్ జట్టులో చోటుపై సందిగ్ధత

న్యూఢిల్లీ: వచ్చే నెలలో జరిగే ఆసియాకప్ టోర్నీలో హార్డ్‌హిట్టర్ రింకూసింగ్‌కు బెర్తు దక్కేది ఒకింత అనుమానంగా మారింది. యూఏఈ వేదికగా జరుగనున్న టోర్నీ కోసం ఈనెల 19న బీసీసీఐ..భారత జట్టును ప్రకటించనుంది. అజిత్ అగర్కార్ నేతృత్వంలోని జాతీయ సెలెక్షన్ కమిటీ జట్టులో ఎవరికి అవకాశమిస్తుందనేది ఆసక్తికరంగా ఉంది. ముఖ్యంగా టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాక దాదాపు ఖాయం కాగా, యశస్వి జైస్వాల్‌ను తీసుకునే దానిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతమున్న ఫామ్‌ను దృష్టిలో పెట్టుకుని గిల్‌ను ఎంపిక చేస్తే..అప్పుడు జట్టులో మార్పులు చేయాల్సి రావచ్చు.టాపార్డర్‌లో ఇప్పటికే అభిషేక్‌శర్మ, సంజూ శాంసన్, తిలక్‌వర్మ, సూర్యకుమార్,



హార్దిక్‌పాండ్యా ఖాయం కాగా, స్పెషలిస్టు బ్యాటర్‌గా కొనసాగుతున్న రింకూసింగ్ బెర్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. 2024 ఐపీఎల్ సీజన్‌తో పోలిస్తే..గత సీజన్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయిన రింకూను పక్కకు తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెస్టిండీస్‌లో జరిగిన 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ రింకూ స్టాండ్‌బై ప్లేయర్‌గా కొనసాగాడు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో శ్రేయాస్ అయ్యర్ కూడా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు, కానీ అతన్ని ఏ స్థానంలో ఆడించాలనేది సమస్య అని మాజీ సెలెక్టర్ వాపోయాడు. మరోవైపు నితీశ్‌కుమార్‌రెడ్డి, శివమ్‌దూబే, జితేశ్‌శర్మ కూడా పరిస్థితులకు తగ్గట్లు ఆడే క్రికెటర్లని, వీరిని కూడా ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి వీలులేదని అతను పేర్కొన్నాడు

# యూపీఐ యూజర్లకు అలర్ట్

యూపీఐ యాప్స్‌లో కనిపించే 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ త్వరలో కనుమరుగుకానుంది. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ యూపీఐలో అందుబాటులో ఉండదు.



ఈ ఫీచర్ ద్వారా ఎలాంటి లావాదేవీలను ప్రోసెస్ చేయొద్దని ఆర్బీఐ బ్యాంకులను ఇప్పటికే ఆదేశించింది. ఈ ఫీచర్ కారణంగా పలువురు సైబర్ మోసాల బారిన పడ్డ ఘటనలు వెలుగు చూడటంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.ఏమిటీ ఫీచర్..వాస్తవానికి సదుద్దేశంతోనే సహోద్యోగులను డబ్బులు అడగాల్సిన సందర్భాల్లో మర్యాదగా ఓ చిన్న రిక్వెస్ట్‌ను ఈ ఫీచర్ ద్వారా పంపించొచ్చు. డబ్బులు ఇవ్వాలని అడగడం మొహమాటం అనుకుంటే ఈ ఫిచర్‌తో అవతలి వారికి సున్నితంగా డబ్బుల విషయాన్ని గుర్తు చేయొచ్చు.

# కూలీ' సినిమాకు రూ.20 కోట్ల రెమ్యూనరేషన్ క్లారిటీ ఇచ్చిన ఆమిర్ ఖాన్



సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం కూలీలో బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. ఈ మూవీలో దాహా అనే డాన్ పాత్రలో ఆమిర్ కనిపించాడు. అయితే ఈ సినిమా కోసం ఆమిర్ ఏకంగా రూ.20 కోట్లు తీసుకున్నాడంటూ పలు మీడియాలలో వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు ఆమిర్. కూలీ సినిమాకు రూ. 20 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. కూలీ సినిమా కోసం తాను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ఆమిర్ తెలిపారు.తలైవర్‌పై ఉన్న ప్రేమని డబ్బులతో వెలకట్టలేను. రజనీకాంత్ మరియు కూలీ టీమ్ పట్ల ఉన్న ప్రేమ, గౌరవం కారణంగానే తాను ఈ సినిమాలో ఎటువంటి రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించానని.. దర్శకుడు లోకేష్ కనగరాజ్ వచ్చి కథ చెప్పకుండానే తాను ఈ ప్రాజెక్టుకు అంగీకరించానని, ఇలా స్క్రిప్ట్ వినకుండా ఒక సినిమాకు ఓకే చెప్పడం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆమిర్ అన్నారు. ఈ సినిమాలో నేను కేవలం అతిథి పాత్రలో మాత్రమే నటించాను. కానీ అసలైన హీరోలు రజనీకాంత్, నాగార్జుననే. వారిని చూసేందుకే ప్రేక్షకులు థియేటర్లకు ఆమిర్ చెప్పుకోచ్చాడ.

# త్వరలో నాకు జరిగిన అన్యాయాలని బహిర్గతం చేస్తా



తెలుగమ్మాయి అయిన ఉదయభాను సంచలన వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే ఈ యాంకర్ ఇటీవల త్రిబాణధారి బార్బరిక్ సినిమాపై ప్రమోషన్స్ లో పాల్గొని ఇండస్ట్రీలో యాంకర్‌లకు ఎదురవుతున్న అసమానతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల "ఓ భామ అయ్యో రామ" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, ఇండస్ట్రీలో కొన్ని గ్రూపులు యాంకరింగ్‌ను సిండికేట్‌లా మార్చేశారని ఉదయభాను వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలపై నానా రకాల విమర్శలు వచ్చాయి.కొందరు ఆమెకి అవకాశాలు లేక అలా అన్నారని, మరికొందరు వార్తలలో నిలవడం కోసం అలా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. తాజాగా దానిపై క్లారిటీ ఇస్తూ.. "ఆ రోజు నేను జోక్‌గా అన్నా కూడా అది అబద్ధం కాదు. ఈ రంగంలో నాకు ఎదురైన అనుభవాలే నన్ను అలా మాట్లాడేలా చేశాయి. ఎన్నో సార్లు ఈవెంట్‌కు రెడీ అయ్యి వెళ్లాక, ఆ ఛాన్స్ వేరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చాను. కొన్ని ఛానల్స్ నన్ను అడిగి డేట్స్ తీసుకున్నారు, తర్వాత ఎలాంటి సమాచారం లేకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశారు. తనపై "హైయెస్ట్ పెయిడ్ యాంకర్" అనే ట్యాగ్ వేసినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటికొచ్చి చూస్తే, ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో తెలుస్తుంది. ఇది షో ఆఫ్ కాదు, నిజం. తను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉన్నానని, చిన్న ఇంటర్వ్యూలు చేస్తే తనతో పాటు ఉన్న చిన్న యాంకర్ల భవిష్యత్తును దెబ్బతీయడం అవుతుందని, అందుకే అవి ఒప్పుకునే దానిని కాదని ఉదయ భాను పేర్కొంది. ఇండస్ట్రీలో తనపై జరిగిన అన్యాయాలన్నీ త్వరలో బహిరంగంగా చెబుతాను అని ఉదయభాను వెల్లడించారు. ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద పెద్ద యుద్ధాలే జరుగుతాయి. కానీ నేను మాట్లాడేది ఎవరిని తక్కువ చేయడం కోసం కాదు. వచ్చే తరం కొద్దిపాటి అవగాహన కోసం. తన అభిప్రాయాల్లో ఉండే తాత్వికత (ఫిలాసఫీ) తన చదువుల్లో మాత్రమే కాకుండా, కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వలన ఏర్పడిందని చెప్పారు. అందుకే ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నట్లు తెలిపారు.

# ఆడవాళ్లనే తప్పుగా చూస్తారు



పెండ్లి అయిన మగాళ్లనే తాను ఎప్పుడు టార్గెట్ చేస్తానని వస్తున్న విమర్శలపై తాజాగా స్పందించింది బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్. ఏదైనా సాధించాలనే పట్టుదల ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలనే మహిళల మీదనే ఇలాంటి కామెంట్లు వస్తాయని తెలిపింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న కంగనా తన పర్సనల్లైఫ్‌తో పాటు ఇప్పుడున్న డేటింగ్ పోకడల గురించి తన అభిప్రాయాలను వెల్లడించింది.అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్-ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది.


## పవన్ కళ్యాణ్ బర్త్‌డేకి స్పెషల్ సర్‌ప్రైజ్ ప్లాన్

# ఆ రోజు రచ్చ మాములుగా ఉండదు



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన "హంగ్రీ చీతా" గ్లింప్స్, మాస్ లిరికల్ సాంగ్‌తో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. పవన్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా ఈ సినిమా రూపొందుతోందని టాక్. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2న, అభిమానులకు ప్రత్యేక ట్రీట్ ఇవ్వాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న నుంచి స్టైలిష్ యాక్షన్‌తో కూడిన వీడియో సాంగ్ రిలీజ్ చేయాలని మేకర్స్ సిద్ధమవుతున్నారు. గతేడాది బర్త్‌డే సందర్భంగా వచ్చిన "హంగ్రీ చీతా" గ్లింప్స్ ఎంతగా హైప్ క్రియేట్ చేసిందో తెలిసిందే. ఈసారి దానికి మించిన విజువల్స్‌తో, తమన్ కంపోజ్ చేసిన మాస్ మ్యూజిక్‌తో పవన్ బర్త్‌డే స్పెషల్‌ను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయాలనే ఉద్దేశంతో టీమ్ ముందుకు వెళుతుంది. ఈ వీడియో సాంగ్‌లో పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్‌లు, కొన్ని క్రేజీ గ్లింప్స్‌తోపాటు సినిమా కథపై ఓ మిస్టరీ టచ్ కూడా ఇవ్వనుందని తెలుస్తోంది. ఫ్యాన్స్‌కి ఇది ఓ డబుల్ ట్రీట్ అవుతుందని ఇప్పటికే సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక మూవీ షూటింగ్ కూడా తుదిదశకు చేరిందని సమాచారం. మరో రెండు మూడు రోజుల షూటింగ్‌తో యూనిట్ గుమ్మడికాయ కొట్టనుందని తెలుస్తుంది. బర్త్‌డే రోజున వీడియో సాంగ్‌తో పాటు, సినిమా రిలీజ్‌కు సంబంధించి ఓ కీలకమైన అప్డేట్ కూడా రానున్నట్లు గాసిప్స్ వినిపిస్తున్నాయి. అంతేకాదు,తో పాటు పవన్ మరో క్రేజీ ప్రాజెక్ట్ అయిన ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్‌గా టీజర్ లేదా పోస్టర్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇలా రెండు సినిమాల నుండి వస్తున్న బర్త్‌డే ట్రీట్స్‌తో పవన్ ఫ్యాన్స్‌కి ఈసారి ఫెస్టివల్ ఫీల్ రావొచ్చని అంటున్నారు.

# శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహొబా



భగవాన్ శ్రీకృష్ణుని దివ్యత్వాన్నీ, ధీరత్వాన్నీ, ఆధ్యాత్మిక ప్రభావాన్నీ తెలియజేస్తూ రూపొందుతున్న పౌరాణిక దృశ్యకావ్యం 'శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహొబా'. 11, 12వ శతాబ్దాల నాటి 'మహొబా' సాంస్కృతిక వైభవాన్ని కూడా ఈ కథలో చూపించనున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ముకుంద్ పాండే. అభయ్ చరణ్ ఫౌండేషన్ అండ్ శ్రీజీ ఎంటర్టైన్మెంట్స్ కలిసి ఈ మహాకావ్యాన్ని నిర్మిస్తున్నాయి.ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా విడుదల చేశారు. ఇస్కాన్ జితామిత్ర ప్రభుశ్రీ దివ్య ఆశీస్సులతో, ఒక పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందించనున్నామని మేకర్స్ తెలియజేశారు. సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికత మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని, ఇందులో తొలిసారిగా శ్రీకృష్ణుడ్ని ఒక యుద్ధవీరుడిగా చూపించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక బృంద వివరాలు త్వరలో తెలియరానున్నాయి. ఈ చిత్రానికి నిర్మాణ నిర్వాహణ: అనిల్ వ్యాస్.


## ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటి ఎండీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి గారికి

# హార్థిక జన్మదిన శుభాకాంక్షలు




ఆయన నిజాయితీతో వ్యాపారం చేసే గొప్ప రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త.
కష్టమర్ల నమ్మకాన్ని గెలుచుకున్న విశ్వసనీయ వ్యక్తి. పెట్టుబడిదారులకు మంచి లాభాలు వచ్చేలా చూసే తెలివైన వ్యాపారవేత్త.
సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటారు.
తన కృషి, క్రమశిక్షణ వల్ల వ్యాపారంలో గొప్ప విజయాలు సాధించారు.
భవిష్యత్తు తరాలకు ప్రేరణ కలిగించేఆదర్శవ్యక్తి. నిజమైన విజనరీగా రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త దారులు చూపించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటన్నవారు: మీ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,నాయకులు ప్రజాప్రతినిధులు,


Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794